



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 97 | కర్నూలు | గురువారం 01 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# అమరావతికి ప్రధాని మోడీ

## లక్ష కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



విజయవాడ, ఏప్రిల్ 30 (శ్రీచక్ర) భారత ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఏపీ పర్యటనకు రానున్నారు. ఎల్లుండి అమరావతికి రానున్న ప్రధాని మోదీ పలు అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపన చేయనున్నారు. అందుకు సంబంధిన వివరాలు ఇలా ఉన్నాయి. అమరావతి పునఃప్రారంభ పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. దాదాపు రూ.49,040 కోట్ల అమరావతి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేయనున్నాని అధికారులు తెలిపారు.ఏపీలో శాశ్వత సచివాలయం, రాష్ట్ర అసెంబ్లీ, హైకోర్టు భవనాలకు శంకుస్థాపన చేస్తారు. వాటితో పాటు రాష్ట్ర ఎమ్మెల్యేలు, మంత్రుల గృహ సముదాయాలకు సైతం ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఆలిండియా సర్వీసెస్ అధికారుల నివాస సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. దాదాపు రూ.57,962 కోట్ల కేంద్ర ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభాలు చేయనున్నారు. నాగాయలంకలో మిసైల్ టెస్ట్ రేంజ్‌కు శంకుస్థాపన చేయడంతో పాటు విశాఖలో యూనిటీ మాల్‌కు శంకుస్థాపన, రూ.3,680 కోట్ల నేషనల్ హైవే పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. వీటితో పాటు గుంటూరు?గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా ఖాజీపేట? విజయవాడ మార్గంలో మూడో లైన్ ప్రారంభించనున్నారు. ప్రధాన మోడీ అమరావతికి వచ్చేస్తున్నారు. మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చెయ్యబోతున్నారు. ఈ సందర్భంగా విజయవాడ మీదుగా వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి తెచ్చారు ఏపీ పోలీసులు. ఎవరు ఏ రూట్‌లో వెళ్ళాలి అనే అంశంపై ఏపీ డీజీపీ కార్యాలయం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ప్రధాని మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్

- ప్రధాని 2వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు.
- అక్కడి నుంచి హెలికాప్టర్ లో అమరావతిలోని హెలిప్యాడ్‌కు ఆయన చేరతారు. మొదట అనుకున్నా పహల్గాం ఉగ్రదాడి కారణంగా రోడ్డు షో రద్దు చేశారు.
- 3.45 గంటల నుంచి 4 వరకు అమరావతి పెవిలియన్ ప్రధాని మోదీ సందర్శిస్తారు.
- సాయంత్రం 5 గంటల వరకు సభ జరుగుతుంది. అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చేసి అనంతరం సభలో పాల్గొంటారు.
- 5.10 గంటలకు హెలికాప్టర్లో బయల్దేరి గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.
- 5.20కి గన్నవరం నుంచి బయల్దేరి ప్రధాని మోదీ ఢిల్లీ వెళతారు.

మే 2 న విజయవాడపై నుంచి వెళ్లే వాహనాల దారి మళ్ళింపు ఇలా..!

ప్రధాని పర్యటన నేపథ్యంలో మే 2, 2025న ఉదయం 5:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకు విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులోకి వస్తాయి.

ట్రాఫిక్ మళ్లింపులు1. చెన్నై వైపు నుంచి విశాఖకు విజయవాడ మీదుగా, ఇబ్రహీంపట్నం, నందిగామ వైపు వెళ్లే భారీ గూడ్స్ వాహనాలని దారిమళ్లిస్తారు. వీటని త్రోవగుంట నుంచి చీరాల- బాపట్ల, రేపల్లె - అవనిగడ్డ, పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపునకు మళ్లిస్తారు. విశాఖపట్నం నుంచి చెన్నైవైపు వాహనాలు కూడా అలానే వస్తాయి. 2. చిలకలూరిపేట వైపు నుంచి విశాఖవెళ్ళే వాహనాలను చిలకలూరిపేట నుంచి ఔఊ-16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు నుంచి పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ ? హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నారు. 3. చెన్నై నుంచి విశాఖ వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుంచి ఉన్నవ గ్రామం, ఏ.బి.పాలెం, వల్లూరు, పాంద్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన మీదుగా అవనిగడ్డ,పామర్రు, గుడివాడ- హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నారు. 4. గుంటూరు నుంచి విశాఖ వైపు వెళ్ళే వాహనాలను బుడంపాడు క్రాస్ మీదుగా తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు, గుడివాడ - హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నట్లు తెలిపారు 5. గన్నవరం వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు ఆగిరిపల్లి - శోభనాపురం గణపవరం మీదుగా వెళ్లాలి. మైలవరం జి. కొండూరు ఇబ్రహీంపట్నం మీదుగా దారి మళ్లిస్తున్నారు. 6. విశాఖ సిటీ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు, మైలవరం జి. కొండూరు, ఇబ్రహీంపట్నం వైపు వెళ్లాలి. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వచ్చే వాహనాలు కూడా ఇదే రూట్ లో వెళ్తాయి.

# ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే నిజరూపదర్శనం..

నెల్లూరు:(శ్రీచక్ర) సింహాచలం దేవస్థానంలో చందనోత్సవం బుధవారం ఏకువజామున 2 గంటలకు ప్రారంభమైందని, ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే స్వామి నిజరూప దర్శనం జరుగుతుందని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సింహాచలం గోడ కూలిన ఘటనపై స్పందించిన మంత్రి నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ నిబంధనలు, ఆగమ శాస్త్రం ప్రకారం ముందుగా పూసపాటి అశోక్ గజపతి రాజు కుటుంబం దర్శనం చేసుకుందన్నారు. తరువాత రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దర్శనం చేసుకున్నారని తెలిపారు. కొండపై భాగం నుంచి ఒక్కసారిగా వరద వచ్చి గోడవద్దకి చేరడంతో కూలిందని మంత్రి చెప్పారు.సింహాచలంలో ప్రసాద స్కీం పనులు ఆలశ్యంగా మొదలయ్యాయని, నెలన్నర రోజుల కిందటనే చందనోత్సవంపై రివ్యూ చేశామని మంత్రి ఆనం తెలిపారు. ప్రకృతి వైపరీత్యం వల్ల దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని,



విపత్తు వల్ల ఒక క్యూ లైన్ నిలిపివేయడం జరిగిందని చెప్పారు. మిగిలిన అన్ని క్యూ లైన్లలో భక్తులు దర్శనం చేసుకుంటున్నారని, ఇప్పటికే 34 వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు చెప్పారన్నారు. అకస్మాత్తుగా ప్రళయంలా విపత్తు రావడంతో 8 మంది భక్తులు మృతి చెందారని తెలిపారు.మృత దేహాలను కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, అందులో ముగ్గురిని గుర్తించడం జరిగిందని, మిగిలిన వారినీ గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఉదయం మంత్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారని చెప్పారు. సీఎం విశాఖకు రావాలనే ఆలోచన చేశారని.. అయితే లక్షలాది మంది భక్తులు దర్శనం చేసుకుంటున్నారని ఈ నేపథ్యంలో సీఎం వెళితే, భక్తులకి కొంత ఆలశ్యం అయ్యే అవకాశం ఉందని చెప్పామన్నారు. మంత్రులు, అధికారులు దగ్గరుండి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని మంత్రి ఆనం తెలిపారు.

# సింహాచలం ఘటనపై సీఎం బాబు దిగ్భ్రాంతి


- మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి
- ఉన్నతాధికారులు, మంత్రులతో సీఎం టెలీకాన్ఫరెన్స్
- క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశం
- గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణ
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.3 లక్షల సాయం
- మృతుల కుటుంబాల్లో ఒకరికి దేవాదాయ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ముఖ్యమంత్రి



అమరావతి, ఏప్రిల్ 30 (శ్రీచక్ర) : సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.మరోవైపు, గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు భయాందోళనలు చెందకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# సింహాచలం అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి..

## గోడ కూలడంతో ఎనిమిది మంది భక్తులు మృతి





అమరావతి, ఏప్రిల్ 30(శ్రీచక్ర) : ఏపీ విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటు చేసుకున్నది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గూడకూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బుధవారం వేకువ జామున 2.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకున్నది. సింహాచలంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. సింహగిరి బస్టాప్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కుప్పకూలింది. ఈదురుగాలులకు భారీ టెంట్ ఎగిరి గోడపై టెంట్ పడడంతో కూలినట్లు తెలుస్తున్నది. ఇటీవలనే రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద భారీ గోడను నిర్మించారు. శిథిలాలల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలంలో ఎస్‌డీఆర్ఎఫ్, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను కేజీహెచ్‌కు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.అక్షయ తృతీయ సందర్భంగా సింహాచలం వరాహా లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజా మున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరు చేసి.. నిజరూపం లోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు జరిపారు.

# వైభవంగా దేవినేని కుమారుడి వివాహం

## వధూవరులను ఆశీర్వదించిన రేవంత్, లోకేశ్ బాబు



విజయవాడ,ఏప్రిల్30 (శ్రీచక్ర) ): తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడు లో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు, సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు- తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూ వరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్,నిమ్మలరామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

# సంపాదకీయం

## అందుతున్న మేకిన్ ఇండియా ఫలాలు

మన పరిశ్రమలు కొత్త భారత్‌ను ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి. భారత పారిశ్రామిక రథానికి చోదక శక్తిగా పనిచేస్తున్నాయి. మేక్ ఇన్ ఇండియాకు అసలైన మోడల్ గా నిలుస్తున్నాయి. భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.స్వదేశీ కంపెనీలైన పతంజలి, టాటా, అమూల్ వంటివి ఇండియన్ గ్రోత్ స్టోరీని మారుస్తున్నాయి.స్వదేశీ ఉద్యమం స్వాతంత్ర పోరాటంలో కీలకమైన ఘట్టం. ఇప్పుడు మరోసారి అదే స్వదేశీ ఉద్యమం.. భారత్ స్వయ సంవృద్ధి పయనాన్ని నిర్దేశిస్తోంది. ఇది ఆర్థిక స్వావలంబనను మాత్రమే కాదు.. జాతీయ గౌరవాన్ని, సాంస్కృతిక గుర్తింపును ఇనుమడింపజేస్తోంది. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే భావన, తద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న ఆకాంక్ష ఈ మధ్య కాలంలో పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపే కార్యక్రమంలో అనేక స్థానిక పరిశ్రమలు నిరంతరం పనిచేస్తున్నాయి.భారత్ పరిశ్రమకు నిదర్శనంగా నిలిచే పతంజలి.. ఈ విషయంలో ఎంతో ముందడుగు వేసింది. బ్రాండ్ భారత్ ను ప్రమోట్ చేయడంలో ఎంతో ముందుంది. భారత్ ఆత్మ అయిన ఆయుర్వేదాన్ని ప్రపంచ దేశాలకు పెద్ద ఎత్తున తీసుకెళ్తోంది. స్వదేశీ పారిశ్రామికోద్యమంలో ప్రధానమైన 'మేడ్ ఇన్ ఇండియా ను పతంజలి తమ కోర్ బిజినెస్ ప్రిన్సిపల్‌గా పాటిస్తోంది. ప్రపంచానికి ఆయుర్వేదాన్ని అందించిన భారత్ నుంచి ఆ బ్రాండ్ తెలిసేలా పతంజలి.. ఆయుర్వేద, సహజ ఉత్పత్తులైన సబ్బులు, నూనెలు, ఔషధాలు, ఇతర ఆహార పదార్థాలను ఇంటింటికీ చేరుస్తోంది. గడచిన 15 ఏళ్లలో పతంజలిని ప్రతి ఇంటిలో ఉపయోగించే పేరుగా మలిచి అసలైన అర్థం చెప్పింది.అంతేకాదు.. వందేళ్లకు పైగా భారత్ ఇండస్ట్రీకి చిరునామాగా నిలిచిన టాటా గ్రూప్, రిలయన్స్ జియో, అమూల్ డైయిరీ వంటివి కూడా భారత్‌లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పేరున్న ప్రొడక్టులు. బ్రాండ్ స్వదేశీ అన్నదాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు. ఎక్కువగా స్వదేశీ ఉత్పత్తులు వాడమని ఆయన తరుచుగా చెబుతూనే ఉన్నారు. 2020 లోని ఓ ప్రసంగంలో స్వదేశీని ప్రచారం చేయడం అనేది మన మంత్రం కావాలి. మన ఉత్పత్తులను ఉపయోగించాలి. అదే ఆత్మనిర్భర భారత్‌కు అసలైన పునాది '' అని ఆయన స్పష్టంగా చెప్పారు. రసాయన రహిత వ్యవసాయాన్ని చేపట్టాలని ఆయన తరచుగా చెబుతున్నారు. ఇది స్వావంలబంనలో ఓ భాగమన్నారు. ఈ నినాదం కేవలం ఆర్థిక బలోపేతానికి ఇచ్చింది మాత్రమే కాదు. సమాజిక, పర్యావరణ అంశాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రధాని ఆ పిలుపునిచ్చారు.ఇటీవల అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే స్వదేశీ ఆవశ్యకత మనకు అర్థం అవుతుంది. ఇది దిగుమతులపై పడుతున్న భారాన్ని తగ్గించడమే కాదు. మన స్థానిక రైతులు, కుటీర పరిశ్రమలు, కళాకారులకు చాలా ప్రోత్సాహాన్నిస్తుంది. స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని ఇప్పటికే మొదలైన ఆలోచన మరింత బలోపేతం కావాలిసిన అవసరం ఉంది . స్వదేశీ ఉద్యమం కొనుగోలుకు సంబంధించిన నిర్ణయం మాత్రమే కాదు.. జాతి నిర్మాణానికి సంబంధించిన ఓ ముందడుగు. మేక్ ఇన్ ఇండియాతో, డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి అనేక రంగాలలో కూడా కనిపించింది. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో స్వావలంబన పెరిగింది. మొబైల్ తయారీలో భారతదేశం అగ్ర దేశంగా మారింది. ఆపిల్, శాంసంగ్ సహా అనేక ఇతర ప్రపంచ కంపెనీలు భారతదేశంలో మొబైల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. 2014లో, భారతదేశంలో కేవలం 2 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేసేవి. ఇది 2020 నాటికి 200 కంటే ఎక్కువ యూనిట్లకు పెరిగింది.మేక్ ఇన్ ఇండియా రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించింది. భారతీయ కంపెనీలు ఇప్పుడు సైనిక పరికరాలు, ఆయుధాల ఉత్పత్తికి పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 74 శాతానికి పెంచింది. తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సహా అనేక స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ఈ చొరవలో ముఖ్యమైన భాగం.మేక్ ఇన్ ఇండియా ఇతర ప్రధాన విజయాలు 2023-24లో రూ. 1.55 లక్షల కోట్ల విలువైన ఖాదీ విక్రయాలు పీఎల్ఐ పథకం కింద రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది 8.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించింది. 4 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు పెరిగాయి.

# కార్మికుల స్వేదం.. కష్టం తెలుసు - శ్రమను మించిన ఆయుధం లేదు

ఈశ్రం పోర్టల్ కార్డులు పంపిణీ
నిరుపేద ఆటోకార్మికులకు ఇన్సూరెన్స్ నే చెల్లిస్తాను.
కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ.
కార్మికులతో కలిసి భోజనం చేసిన కార్మిక శాఖ మంత్రి సుభాష్
ముందస్తు మేడే వేడుకల్లో మంత్రి సుభాష్







రామచంద్రపురం, ఏప్రిల్ 30 (శ్రీచక్ర) రామచంద్రపురంలో మేడే వేడుకలు ముందస్తుగా ఒకరోజు ముందే అంగరంగ వైభవంగా జరిగాయి. మే డే రోజున మంత్రి వాసంశెట్టి సుభాష్ అమరావతి లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనవలసి ఉన్నందున మంత్రి తన సొంత నియోజకవర్గమైన రామచంద్రపురంలో ముందుగానే మే డే ఘనంగా కార్మికుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల యూనిఫామ్ (ఖాకీ డ్రస్, మెడలో ఎరుపు తవ్వాలు వేసుకుని కార్మికులతో కలిసి మే డే ర్యాలీ (ఆటో ర్యాలీ) లో పాల్గొని కార్మికులకు అండగా నేనుంటా అంటూ భరోసా ఇచ్చారు. ఖాకీ బట్టలతో మంత్రి సుభాష్ స్వయంగా ఆటో నడిపి కార్మికుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని వెల్లడించారు. వెల్ల బ్రిడ్జి దగ్గర నుంచి ప్రారంభమైన కార్మికుల ర్యాలీ లలితా నగర్ లోని సభావేదిక వరకు సాగింది. అనంతరం జరిగిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కార్మికుల కష్టంతోనే ఈ దేశ ఆర్థిక అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, వారి భవితకు భద్రత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈశ్రమ్ కార్డులు ద్వారా భీమా కల్పిస్తుంది అన్నారు. అలాగే చంద్రన్న బీమా ద్వారా కార్మికులకు 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా కాకుండా ఒక సాధారణ కార్మికుడిలా నిత్యం కార్మిక సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని హామీ ఇచ్చారు. ఆటో కార్మికులు వ్యక్తిగత ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఎవరైనా పేదరికంతో ఇన్సూరెన్స్ కట్టుకోలేని పరిస్థితిలో ఉంటే, వాళ్లకి తన తరపున సగం ప్రీమియం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా అన్నారు. కార్మికులు, నిరుద్యోగుల సంక్షేమానికి చిన్న, సూక్ష్మ,మధ్యతర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2025 -26 సంవత్సరానికి గాను 1,28,000 కోట్లు ఎమ్మెస్ ఎంఈ లకు కేటాయించడం పట్ల సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆటో యూనియన్ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పలువురు ఆటో కార్మికులను ఈ సందర్భంగా మంత్రి సన్మానించారు. అనంతరం జరిగిన విందులో కార్మికులతో కలిసి మంత్రి సుభాష్ పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. ఒక మంత్రిగా కాకుండా సాధారణ కార్మికునిగా తమతో మమేకమవడం పట్ల కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల పక్షాన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎప్పుడూ సేవలు అందిస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నాగలక్ష్మి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామచంద్రపురం విజయ్ ప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్, కూటమి పార్టీ నాయకులు, పలువురు ఆటో యూనియన్ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలా రెడ్డిని అడ్డుకున్నచ పోలీసులు



విజయవాడ,నన్నెందుకు హౌజ్ అరెస్ట్ చేశారో సమాధానం చెప్పాలి. ఒక పార్టీ అధ్యక్షురాలి మీద ఈ జులుం ఏంటని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. చంద్రబాబు గారు, హోం మంత్రి అనిత గారు సమాధానం చెప్పాలి. మరావతి మన రాజధాని. రాజధాని ఎలా ఉందో చూడటం తప్పా ? అమరావతి మీద రీసెర్చ్ చేయాలని అనుకోవడం తప్పా ? అమరావతి క్యాపిటల్ కమిటీ ఒక కాంగ్రెస్ పార్టీ నుంచి వేశాం. కమిటీ తరుపున అమరావతి విజిటి చేద్దాం అనుకున్నాం. ఒక కమిటీ వేస్తేనే మీకు ఇంత భయమా? అమరావతి రాజధాని లో ఏం దాచాలని అనుకుంటున్నారు? పార్టీ ఆఫీసుకి వెళ్ళి అక్కడ యాక్షన్ ప్లాన్ డిస్కస్ చేద్దాం అనుకున్నామని అన్నారు. పార్టీ ఆఫీసుకి వెళ్లడానికి ఆడుకోవడం ఎంత వరకు న్యాయం ఈ నెల 2 న మోడీ వస్తున్నాడు. మోడీ నీ డిమాండ్ చేయాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. వాటి మీద మాట్లాడే హక్కు మాకు లేదా ఇదేనా కూటమి వైఖరి నా నా ఇంటి ముందు ఇంత సెక్యూరిటీ ఎందుకు నేను లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం సృష్టించడం లేదు. రాజధాని కి అన్యాయం చేసింది ఎవరు మేము కమిటీ వేసుకుంటేనే మీకు భయం ఎందుకు మేము ప్రొటెస్ట్ చేయాలని అనుకుంటే చంపేస్తారా దేనికి వాడుతున్నారు పోలీస్ వ్యవస్థను ? పోలీసులతో మీరు గులాం గిరి చేయాలని అనుకుంటున్నారా. నా మీద ఇంటి వద్ద పోలీసులు చేయి వేశారు. ఇదేనా మహిళలను ట్రీట్ చేసే విధానం. ధర్నాలు,ప్రొటెస్ట్ చేసే హక్కు నాకు లేదా ? మీరు నియంతలు కాదు గుర్తు పెట్టుకోండి. ఇప్పటికే మహిళల మీద అత్యాచారాల్లో రాష్ట్రం 3 వ స్థానం లో ఉంది. ఇలాంటి అంశాల మీద మీరు ఫోకస్ చేయండని అన్నారు.

## ఘనంగా బసవేశ్వరుడి జయంతి

హైదరాబాద్,లింగాయత్ సమాజ్ కు ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ మహాత్మా బసవేశ్వరుడి 892వ జయంతిని... ఆ సమాజ్ ప్రతినిధులు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, వీరశైవ సమాజము-సికింద్రాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో... ట్యాంక్ బండ్ పై ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బసవేశ్వరుడు (1134?1196) హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకరని... ఆయన సమాజంలో కుల, వర్ణ, లింగ బేధాలు లేవని, అందరం సమానమేనని... సుమారు గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పారని సంఘం నాయకులు తెలిపారు.

# రైతులకు పవర్ టిల్లర్లు, రోటవేటర్ లను పంపిణీ చేసిన మంత్రి శుభాష్





రామచంద్రపురం, ఏప్రిల్ 30 (శ్రీచక్ర)వ్యవసాయం లాభదాయకంగా మారాలంటే వ్యవసాయంలో సాంకేతికత అనుసరణ తప్పనిసరిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్ పేర్కొన్నారు.బుధవారం ద్రాక్షారామ మార్కెట్ యార్డు వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న కాలంలో వ్యవసాయం చేయడానికి సరిపడా మానవ శక్తి అందుబాటులో ఉండదని.. అందుకే వ్యవసాయంలో యాంత్రికరణ అవసరమన్నారు. రైతు చేతిలో శక్తివంతమైన సాధనాలు ఉంటేనే శ్రమను తగ్గించుకుని దిగుబడులు పెంచుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచేలా వ్యవసాయంలో ఉపయోగించే యంత్ర పరికరాలను రాయితీపై అందిస్తుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు 80 పవర్ టిల్లర్లు 10 రోటవేటర్ లను రాయితీపై అందించడం జరిగిందన్నారు. 2 లక్షల 29 వేల రూపాయలు విలువ చేసే పవర్ టిల్లర్ పై లక్ష రూపాయలు, 1,40,000 విలువ చేసే రోటవేటర్ పై 50వేల రూపాయలు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని వినియోగించుకుని ఎరువులు పురుగుల మందులు చల్లడానికి రైతు గ్రూపులకు 10 లక్షల రూపాయలు విలువచేసే డ్రోన్ ను రాయితీపై 2 లక్షల రూపాయలకే అందజేయడం జరుగుతుందన్నారు. రానున్న మే నెలలో రామచంద్రపురం నియోజకవర్గంలో 8 డ్రోన్లను రాయితీపై అందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ల ను ఆపరేట్ చేయడానికి రైతు గ్రూపులో ఒకరికి ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామచంద్రాపురం మండలంలోని రైతులకు 14 పవర్ టిల్లర్లు, 3 రోటవేటర్ లను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ద్రాక్షారామ గ్రామ సచివాలయం-2 లో బీసీ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా 50 మంది మహిళలు లబ్ధి పొందనున్నారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీరామచంద్రపురం మండల వ్యవసాయ అధికారి ప్రసాద్, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ భగవాన్ దంపతులకు ఘన సన్మానం





రామచంద్రపురం, ఏప్రిల్ 30( శ్రీచక్ర)రామచంద్రపురం ఏరియా హాస్పిటల్లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన నల్లమిల్లి శ్రీనివాస్ భగవాన్ కు ఏరియా హాస్పిటల్ పిపి యూనిట్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నందు గల మీటింగ్ హాల్ లో గత 32 సంవత్సరాలుగా ఆరోగ్య శాఖ నుంచి ప్రజలకు సేవల అందించిన శ్రీనివాస్ భగవాన్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈయన కే. గంగవరం మండలం కుందూరు పీహెచ్డీలో తన ప్రస్థానం కొనసాగించి రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో బుధవారం పదవి విరమణ పొందారు దీంతో ఈయన సేవలను ఈసందర్భంగా పలువురు కొనియాడారు.రామచంద్రపురం అర్బన్‌లోని పిపి యూనిట్ సిబ్బంది,టి యు, ఏ ఎన్ ఎం ఎస్, ఏఎస్ఎస్,లుఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం 01 మే 2025

# పన్ను రాయితీలకు విశేష స్పందన నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు




కర్నూలు, ఏప్రిల్ 30 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తు పన్ను చెల్లింపులపై 5% రాయితీ వినియోగానికి పన్నుదారుల నుండి విశేష స్పందన లభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల ఆరంభంలో ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ మాఫీ, ముందస్తు చెల్లింపులపై 5% పన్ను రాయితీ అవకాశం ఏప్రిల్ 30 వరకు కల్పించిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో రూ.23.66 కోట్లు ఆస్తి పన్నులు వసూలు అయ్యాయని, అందులో రూ.21.86 కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నులు కాగా మిగిలిన రూ.1.86 కోట్లు మొండి బకాయిలని పేర్కొన్నారు. ఆస్తి పన్నుపై 5% రాయితీని 29% పన్నుదారులు వినియోగించుకున్నారని కమిషనర్ తెలిపారు.

# వెల్దుర్తి జ్యోతిరావు పూలే విద్యాలయానికి భూమి పూజ..



వెల్దుర్తి ఏప్రిల్ 30 (శ్రీ చక్ర) : వెల్దుర్తి గురుకుల పాఠశాల జ్యోతిరావు పూలే బిసి విద్యాలయానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం మాజీ ఎంపీపీ టిడిపి లీడర్ ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సొంత భవనాలు లేక వసతులు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రభుత్వం బిసి జ్యోతిరావు పూలే హాస్టల్ మరియు స్కూలు నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నిర్మాణానికి 1221 సర్వేనెంబర్ నందు దాదాపు 12 ఎకరాల పైచిలుకు స్థలాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కూల్ నిర్మాణం చేసేందుకు మెటీరియల్ సమకూర్చుకునేందుకు 15 లక్షలతో కూడుకున్న బిల్డింగును ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎవరి స్వార్థం లేదని విద్యార్థుల విద్య కోసం తమ వంతు సహకారం అందిస్తూ మండలాన్ని అభివృద్ధి పయనంలోకి ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ ఆశీస్సులతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ స్కూలు నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న హరి, బిసి జ్యోతిరావు పూలే హై స్కూల్ చైర్మన్ నాగ సురేంద్ర, గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అపురూపమైన రాఘవేంద్రుడి చిత్ర రూపం -41,346 చదరపు అడుగుల చిత్రం



మంత్రాలయం, ఏప్రిల్ 30,(శ్రీచక్ర) : ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ముందు మద్వా కారిడార్ లో 41,346 చదరపు అడుగుల శ్రీ రాఘవేంద్ర స్వామి ప్రతి రూపాన్ని, పంచముఖి ఆంజనేయ స్వామి రూపాన్ని అక్షయ తృతీయ సందర్భంగా బుధవారం ఎంతో అధ్భుతంగా తీర్చి దిద్దారు. మైసూరు కు చెందిన ప్రపంచ రికార్డు కళాకారుడు పునీత్ కుమార్, రంగోలి కళాకారిణి లక్ష్మి శ్రీ మఠం ముందు మద్వా కారిడార్ లో 41,346 చదరపు అడుగుల విస్తీర్ణంలో శ్రీ రాఘవేంద్ర స్వామి చిత్రపటాన్ని రంగోలితో రూపొందించారు. ఈ చిత్రాన్ని రూపొందించేందుకు 9 మంది బృంద సభ్యులు పునీత్ కళాకారిణి లక్ష్మి, ఆదిత్య, సంప్రీత్, సంజయ్, రవిచంద్రన్, రాఘవ్ ఆర్ అడలికట్టి, మంజునాథ్ చిత్రాన్ని రూపొందించగా వారికి సహాయకులు గా కుమార్ స్వామి, అరవింద్, గిరీష్, మధు, రాజు ఉన్నారు. వారికి పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు శేషవస్త్రం ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు

# జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలి

**మోడల్ సోలార్ విలేజ్ గా గుర్తించిన 7 గ్రామాల్లో సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టలేషన్ లో పురోగతి తీసుకొని రావాలి**

**స్వయం సహాయక సంఘాల మహిళలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించి సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టాల్ చేసే విధంగా చర్యలు చేపట్టాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, ఏప్రిల్ 30 (శ్రీచక్ర): జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకం అమలు పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 87 వేల 477 మంది రిజిస్టర్ అయ్యారని, ఎస్సీ, ఎస్టీ కింద 81 వేల 390 మంది ఇతరులు 6 వేల 87 మంది రిజిస్టర్ అయ్యారన్నారు.. ఏపీఈఆర్సి నుండి ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన అప్రూవల్ వచ్చిన వెంటనే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు... ఇతరులకు సంబంధించి కేవలం 442 మాత్రమే చేశారని వాటిలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు. మోడల్ సోలార్ గ్రామాల కింద నియోజకవర్గానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు... అందులో భాగంగా 6 గ్రామ పంచాయతీలను, సిఎం హామీ కింద పుచ్చకాయలమాడ గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగిందన్నారు.. సంబంధిత మోడల్ సోలార్ గ్రామాలలో రిజిస్ట్రేషన్ లు మాత్రమే చేస్తున్నారని, వాటిని తదుపరి దశకి తీసుకొని వెళ్లడంలో మాత్రం పురోగతి లేదన్నారు.....మోడల్ సోలార్ గ్రామాలలో 100 ఇళ్లకు అయినా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు.. సచివాలయ సిబ్బంది, ఏఈ లు ఇంటి ఇంటికి వెళ్లి ఈ విషయం పై అవగాహన కల్పించి సోలార్ రూఫ్ టాప్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి ఈ అంశం పై వారికి అవగాహన కల్పించాలన్నారు.. వారికి రుణాలు ఇప్పించి ఇన్స్టాల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..లక్ష 40 వేల రూపాయల విలువ చేసే 2 కిలో వాట్స్ సోలార్ ప్యానెల్ కొని ఇన్స్టాల్ చేసుకుంటే, 60 వేలు సబ్సిడీ వస్తుందన్నారు. 20 ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగించుకోవచ్చు అనే వివరాలకు వారికి తెలియచేసి వారు సోలార్ ప్యానెల్ ఇన్స్టాల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి ని ఆదేశించారు..ఈ అంశంపై కరపత్రాలు ముద్రించి, గ్రామాల్లో ఉండే ఇళ్లలో పంపిణీ చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు.. అదే విధంగా ఒక డ్రైవ్ మోడ్ లో ప్రభుత్వ ఉద్యోగస్తుల ఇళ్లలో కూడా సోలార్ ప్యానెల్ లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం కుసుమ్ కి సంబంధించి మే 8వ తేదీన టెండర్ పనులు పూర్తి అవ్వగానే వాటిని ఏ విధంగా ఇన్స్టాల్ చేయాలనే యాక్షన్ ప్లాన్ రూపొనీదించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ ఓబులేసు, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, మెప్మా పీడీ నాగశివ లీల, తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో కుల,వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

కర్నూలు ఏప్రిల్ 30 (శ్రీచక్ర): సమాజంలో కుల,వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి, సమసమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వీరశైవ, జంగమ సంఘాల నాయకులుపూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు తన వచన సాహిత్యంతో, అభ్యుదయ భావాలతో, ప్రజలందరినీ కుల మతాలకతీతంగా ఏకం చేసిన మహనీయుడు అని కొనియాడారు. 12 వ శతాబ్దం లో కర్ణాటక లో జన్మించిన బసవేశ్వరునికి ఆ రోజుల్లోనే మనుషులంతా ఒక్కటే, అందరూ సమానం అనే ఆలోచనలు ఉండడం చాలా గొప్ప విషయం అని కలెక్టర్ పేర్కొన్నారు..వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి సమ సమాజం వైపు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.. 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న స్థాయి ఉద్యోగిగా చేరి గొప్ప గొప్ప పదవులను పొంది ఖ్యాతి చెందాడని తెలిపారు.. ప్రతిరోజు దాదాపు రెండు లక్షల మందికి భోజనం పెట్టి తర్వాత భోజనం చేసేవారని, తన ఉపదేశాలతో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, సౌత్ ఇండియాలోనే ఒక దేవునిగా పూజించబడుతున్నారన్నారు. సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వరుని పేరుతో ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని కలెక్టర్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డా. వేణుగోపాల్, వీరశైవ ఐక్య సంఘం అధ్యక్షులు ఏజి.మల్లికార్జునప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, సంఘ సభ్యులు విశ్వేశ్వరయ్య, శివరాజ్, యాగంటయ్య, శెట్టి వీర శేఖరప్ప, యాగంటి ఈశ్వర్, మల్లికార్జునయ్య, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రాఘవేంద్రుడి గంధ లేపన మహోత్సవం







మంత్రాలయం, ఏప్రిల్ 30(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో గంధ లేపన మహోత్సవం కమనీయంగా నిర్వహించారు. బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు మూల బృందావనాన్నికి గంధ లేపనం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అంతకు ముందు శ్రీ మంచాలమ్మకు, మఠంలో కొలువు తీరిన శ్రీ ఆంజనేయ స్వామి ప్రతిమకు, పూర్వపు పీఠాధిపతుల బృందావనాలకు గంధ లేపనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అక్షయ తృతీయ పురస్కరించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం ముందు మహోపాధ్యాయ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ రాజా ఎస్ గిరియాచార్యులు, అప్రమేయచార్య నేతృత్వంలో 9వ బ్యాచ్ న్యాయసుధ విద్యార్థుల ఏడుగురు కోసం శ్రీమాన్యసుధ పథాన్ని పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ప్రారంభించారు.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు



మంత్రాలయం , ఏప్రిల్ 30, (శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయంలో వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలు ఘనంగా బుధవారం జరిగింది. బసవ జయంతి ని పురస్కరించుకుని పాత ఊరిలో కొలువైన రామలింగేశ్వర స్వామి దేవాలయం లో రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకం,మహా రుద్రాభిషేకం పూజలు చేసి మహా మంగళహారతులు ఇచ్చారు. అనంతరం జంగమ మహేశ్వరులు, వీరశైవ లింగాయతుల ఆరాధ్య దైవమైన విశ్వ గురువు బసవేశ్వర స్వామి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి మంగళ హారతులు ఇచ్చి మహిళలు, చిన్నారులు కలశాలతో వాయిద్యాలు, యువకులు కోలాటాల మధ్య రాఘవేంద్ర కూడలి మీదుగా పురవీధులలో వైభవంగా ఊరేగించి ,తిరిగి రామలింగేశ్వర స్వామి ఆలయం చేరుకున్నారు .అనంతరం రామలింగేశ్వర స్వామికి మహా మంగళ హారతులు సమర్పించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మూలింటి చంద్రశేఖర్ గౌడ్, ఆడిటర్ శంకర స్వామి,ఉపసర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, శ్రీధర్ స్వామి,పాండు ,గాజుల పరమేష్ గౌడ్, బసవ జయంతి ఉత్సాహం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శివాంజల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# తీరనున్న లోవోల్టేజ్ సమస్యఉప విద్యుత్ కేంద్రానికి మంత్రి శుభాష్ శంకుస్థాపన

రామచంద్రపురం, ఏప్రిల్ 30 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో రానున్న రోజుల్లో లో వోల్టేజ్ సమస్యను అధిగమించడానికి వెల్ల గ్రామం వద్ద నూతన 33/11 కెవిఉప విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. బుధవారం మంత్రి వెల్ల గ్రామంలో నూతనంగా నిర్మించదలచిన 33/11 కేవి ఉప విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూద్రాక్షారామ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో వేసవి కాలంలో అధిక లోడ్ కారణంగా ఉప విద్యుత్ కేంద్రంపై భారం పడుతుండడంతో లో వోల్టేజ్ సమస్యలు తలెత్తుతునాయన్నారు. లో వోల్టేజ్ సమస్యలను అధిగమించడానికి నూతనంగా వెల్ల గ్రామంలో రూ 3 కోట్ల 5 లక్షల 67 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా 33/11 కే వి ఉప విద్యుత్ కేంద్రాన్ని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడం మూలంగా ద్రాక్షారామ విద్యుత్ ఉపకేంద్రం పై లోడు భారం తగ్గడంతోపాటు వెల్ల, వెల్ల సావరం, ఏరుపల్లి, హసన్బాద, ఉండూరు, బికే పాలెం, ద్రాక్షారామ, కన్నడ తోట, ఆదివారపు పేట గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం వీలవుతుందన్నారు. పనులు వేగవంతం చేసి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారురామచంద్రపురం నియోజకవర్గంలో ఎక్కడ లో వోల్టే సమస్య తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులను మంత్రి ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా మూడు కిలోవాట్ల వరకు సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పరచుకుని విద్యుత్ను ఆదా చేయడానికి రాయితీను అందిస్తుందన్నారు. ఒక కిలో వాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్లను ఏర్పరచుకోవడానికి 30 వేలు ,2 కిలో వాట్లు ఇతే 60 వేలు, మూడు కిలోవాట్ల సామర్థ్యం గల రూఫ్ టాప్లను ఏర్పరచుకోవడానికి గరిష్టంగా 78000 వరకు రాయితీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీసీలకు అయితే అదనంగా మరో 20 వేల రూపాయలు సబ్సిడీ అందించడం జరుగుతుందని.. ఎస్సీ వినియోగదారులైతే పూర్తిగా ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పరుస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఈ యడ్ల విజయానంద్, ఈఈ కే రత్నారావు, డి ఈ ఈ కే మురళీమోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రమణారావు, రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవాని, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం



కాజులూరు, ఏప్రిల్ 30(శ్రీచక్ర)శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు 33/11 కే వీ గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల 11కేవీ ఆర్యవటం ఎస్ ఎస్ హెచ్ క్యూ ఫీడర్ పరిధి లోని గల గొల్లపాలెం,ఆర్యవటం,11కేవీగొర్రిపూడి ఫీడర్ పరిధిలో గల బంధనపూడి, మతుకుమిల్లి ,తర్లంపూడి,చీకట్లవారిపేట, చేదువాడ,దేగలపేట ,కొంగోడు, గొర్రిపూడి గ్రామాలకు ట్రీ ట్రిమ్మింగ్ నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడునున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఉదయభాస్కర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు కావున విద్యుత్ వినియోగదారులు విషయం గ్రహించి విద్యుత్ అంతరాయానికి సహకరించాలనని పేర్కొన్నారు.

# కిశోర బాలికల కు సమ్మర్ క్యాంప్స్ పై సమావేశం





వీరవాసరం ఏప్రిల్ 30 (శ్రీ చక్ర)వీరవాసరం మండలం పరిధిలో కిశోర వికాసం విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులకు మండలస్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ స్థానిక బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయటం జరిగింది. మే 2 తారీకు నుండి 22 జూన్ వరకు 11 నుండి 18 లోపు వయసుగల కిశోర బాలికల కు సమ్మర్ క్యాంప్స్ నిర్వహించడం జరుగుతుందని సూపర్వైజర్ పెనుమత్స సరోజిని తెలిపారు. పలు విషయాలు పై అవగాహన కల్పించడం జరుగుతుందని సరోజిని వివరించారు.

# నూతనంగా ఏర్పడిన కోట బార్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు



కోట ఏప్రిల్ 30 (శ్రీ చక్ర) :అన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులకు సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి బుధవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కోట బార్ అసోసియేషన్ సభ్యులను ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆన్ బిన్ సువడుగల్ సంస్థ ద్వారా సన్మానిచడం జరిగింది. ముందుగా అధ్యక్షులు గా ఎనికైన ఎన్. మధుసూదన్ రావు,వైస్ ప్రెసిడెంట్ అత్తికాయల.మోహన్,ప్రధాన కార్యదర్శి పుచ్చలపల్లి.వెంకట రమణయ్య, కోశాధికారి.కాటయ్య,బాబు రెడ్డి లను శాలువాలు,పూలమాలలుతో సత్కారించి అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరకి పంచి పెట్టారు. అదేవిధంగా నూతన కార్యవర్గ సభ్యులకు బహుమనం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమలో వారు మాట్లాడుతూ పెద్దలు పక్షాన కుల,మతాలకు అతీతంగా ఉండి,అందరికీ సేవ భావం,సేవా దృత్పథంతో వారికి న్యాయం చేస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మిజూరు మాదవ్,అన్ బిన్ సువడుగల్ సంస్థ డైరెక్టర్ భూపతి.మోహన్ సాయి,సంస్థ సలహాదరులు రిటైర్డ్ హోమియోపతి డాక్టర్ భూపతి.పోలయ్య,సభ్యులు శివకుమార్,బహుజన నాయకులు పిండి. కేశవ్ కుమార్,కోట బార్ అసోసియేషన్ సభ్యుల తదితర న్యాయ వాదులు అశోక్ కాంబ్లె, లు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పడిన కోట బార్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు



కోట ఏప్రిల్ 30 (శ్రీ చక్ర) :అన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులకు సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి బుధవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కోట బార్ అసోసియేషన్ సభ్యులను ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆన్ బిన్ సువడుగల్ సంస్థ ద్వారా సన్మానిచడం జరిగింది. ముందుగా అధ్యక్షులు గా ఎనికైన ఎన్. మధుసూదన్ రావు,వైస్ ప్రెసిడెంట్ అత్తికాయల.మోహన్,ప్రధాన కార్యదర్శి పుచ్చలపల్లి.వెంకట రమణయ్య, కోశాధికారి.కాటయ్య,బాబు రెడ్డి లను శాలువాలు,పూలమాలలుతో సత్కారించి అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరకి పంచి పెట్టారు. అదేవిధంగా నూతన కార్యవర్గ సభ్యులకు బహుమనం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమలో వారు మాట్లాడుతూ పెద్దలు పక్షాన కుల,మతాలకు అతీతంగా ఉండి,అందరికీ సేవ భావం,సేవా దృత్పథంతో వారికి న్యాయం చేస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మిజూరు మాదవ్,అన్ బిన్ సువడుగల్ సంస్థ డైరెక్టర్ భూపతి.మోహన్ సాయి,సంస్థ సలహాదరులు రిటైర్డ్ హోమియోపతి డాక్టర్ భూపతి.పోలయ్య,సభ్యులు శివకుమార్,బహుజన నాయకులు పిండి. కేశవ్ కుమార్,కోట బార్ అసోసియేషన్ సభ్యుల తదితర న్యాయ వాదులు అశోక్ కాంబ్లె, లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జిల్లాలో పోలీసెట్ ప్రవేశ పరీక్షలు : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం ఏప్రిల్ 30( శ్రీ చక్ర )బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం విష్ణు కాలేజీ బి.సీతా పాలిటెక్నిక్ కాలేజీ నందు ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు పరీక్షలు రాయడాన్ని స్వయంగా పరిశీలించారు. విష్ణు కాలేజీ సెంటర్ కు ఎంతమందిని కేటాయించారు, ఎంతమంది హాజరయ్యారు తదితర వివరాలను చీఫ్ కోఆర్డినేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పోలీసెట్ -2025 ప్రవేశ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటులను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 18 సెంటర్లలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, వీటిలో భీమవరంలో 4, తాడేపల్లిగూడెంలో 2, తణుకులో 8, నరసాపురంలో 4 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 4,354 మంది విద్యార్థులు, 2,917 మంది విద్యార్థినులు మొత్తం 7,254 మంది పోలీసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 6,489 మంది పరీక్షలకు హాజరయ్యారని, 782 మంది పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 11.00





గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆయా సెంటర్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు, వేసవిని దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాలు, త్రాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలిసెట్ ప్రవేశ పరీక్షల నిర్వహణను పూర్తిచేసిన అధికారులు, పోలీసులు, ఇతర సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంలో చీఫ్ కోఆర్డినేటర్ సిహెచ్ నల్లపు రాజు, సహాయ కోఆర్డినేటర్ రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# రాచన్న గూడెం గ్రామంలో ఘనంగా
# ముత్యాల అమ్మ వారి ఆలయ విగ్రహ ప్రతిష్ట





జీలుగుమిల్లి ఏప్రిల్ 30 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని రాచన్న గూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి నూతన ఆలయం మరియు విగ్ర ప్రతిష్ట కార్యక్రమం ఆలయ కమిటీ గ్రామస్తుల సహకారంతో అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారికి మూడు రోజుల నుండి కుంకుమ పూజలు. హోమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు . ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు. మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోట బాలు. ఎంపీటీసీ పూసం ఉదయ్ కుమార్. గ్రామ పార్టీ అధ్యక్షులు పులుమోలు శివాజీ. మండల తెలుగు యువత సెక్రెటరీ పేరు బోయిన దాము. చిక్కాల రామకృష్ణ. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు.సుదీర్ఘ కాలం పాటు అంకిత భావంతో మీరు అందించిన నిస్వార్థ సేవలకు పోలీసు శాఖ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు........:- జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు









భీమవరం ఏప్రిల్ 30 (శ్రీ చక్ర) పదవి విరమన పొందిన సిబ్బంది ప్రజా సేవలో పాల్గొవాలని ఎడిషనల్ ఎస్పీ (అడ్మిన్ )వి. భీమారావు పేర్కొన్నారు. బుధవారం పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు.. కె. కొండలరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ - 943, తాడేపల్లి గూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్.కె. భాస్కరరావు, హెడ్ కానిస్టేబుల్ - 2196, భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్. సిహెచ్. విశ్వేశ్వర రావు, హెడ్ కానిస్టేబుల్ - 372, నరసాపురం టౌన్ పోలీస్ స్టేషన్. పై ముగ్గురు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు విశేష సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న సిబ్బందికి, ముందుగా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య ఉన్నా, ఎప్పుడైనా తమ దృష్టికి తెస్తే పరిశీలించి, పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) డి.సురేష్ , పోలిసు అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.హెచ్.మోజేష్ , పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్యం కోసం త్వరలో 3 బస్సులు ఏర్పాటు
# మేడే ముందస్తు రోజున మంత్రి సుభాష్ వరాలు

రామచంద్రపురం, ఏప్రిల్ 30( శ్రీచక్ర)ప్రపంచ కార్మికుల దినోత్సవం ముందస్తు మే డే రోజున రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికులు,తన నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి కొన్ని వరాలు ప్రకటించారు. అందరికీ ఆరోగ్యం అందాలనే ఉద్దేశంతో రామచంద్రపురం నియోజవర్గంలో వైద్య సేవలు అందించేందుకు మూడు బస్సులను త్వరలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలకు వైద్య సేవల కోసం, ముఖ్యంగా హృదయ సంబంధ వ్యాధులతో బాధపడే వారికోసం ,తక్షణ వైద్య సేవలు అందేలా ప్రాథమిక చికిత్స అందించి వారిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ / రాజమహేంద్రవరం తరలించేందుకు రెండు బస్సులను సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం మరో బస్సును కూడా త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న తోటపేట గ్రామానికి చెందిన కోటిపల్లి ప్రేమవతికి రూ.15 వేలు, పక్షవాతంతో బాధపడుతున్న గుబ్బల కామేశ్వరరావుకు రూ. 10 వేలు చొప్పున ఆర్థిక సహాయం మొత్తం రూ. 25 వేలు అందించి తన మానవత్వం మరోసారి చాటుకున్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. పేదలకు సహాయం చేయడంలో మంత్రి సుభాష్ ఎప్పుడూ ముందుంటారు. గత 20 సంవత్సరాలుగా పేదలకు ఆర్థిక సహకారం అందిస్తూనే ఉన్నారు. తన తండ్రి వాసంశెట్టి సత్యం పేరున సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ స్థాపించి విద్య, వైద్యం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు నిత్యం కృషి చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్మికుల సమక్షంలో హామీ ఇచ్చారు మంత్రి సుభాష్.





# చింతూరు వాసులకు తప్పిన నీటి కష్టాలు...
## వీధి కుళాయిల ద్వారా మంచి నీరు అందజేత



శ్రీచక్ర కథనానికి స్పందన చింతూరు, ఏప్రిల్30(శ్రీచక్ర): చింతూరు వాసులకు తప్పిన నీటి కష్టాలు.బుధవారం శ్రీచక్ర లో ప్రచురితమైన చింతూరులో నీటి కటకట కథనానికి అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేర వీధి కుళాయిల ద్వారా మంచినీటిని ప్రజలకు అందించడం జరిగింది. వీధి కుళాయిల ద్వారా మంచినీటిని అందించడం పట్ల చింతూరు వాసులు ఆనందం వ్యక్తం చేశారు. మంచినీటి సమస్యను తెలుసుకొని శ్రీచక్ర లో కథనాన్ని ప్రచురించి తమను మంచి నీటి కష్టాల నుంచి గట్టెక్కించినందుకు ప్రజలు శ్రీచక్ర విలేఖరిని అభినందించారు.




# మౌక్తికకు అమెరికా ఐవీ లీగ్ యూనివర్సిటీలో అవకాశంపై హర్షం



రామచంద్రపురం, ఏప్రిల్ 30(శ్రీచక్ర) రామచంద్రపురం పట్టణ వాసులు దివంగత కనకాల సుబ్బారావు మనుమరాలు కనకాల మౌక్తిక దేవికి అమెరికాలోని ప్రతిష్టాత్మక ఐవీ లీగ్ యూనివర్సిటీ ఐన యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో పొలిటికల్ సైన్స్ డిగ్రీ లో అడ్మిషన్ రావడంపై హర్షం వ్యక్తంచేశారు. ఈమేరకు బుధవారం రామచంద్ర పురానికి చెందిన పలువురు హర్ష వ్యక్తం చేస్తూ కనకాల వారి కుటుంబానికి ఎంతో గర్వ కారణం అని మౌక్తిక కనకాల పెద్దనాన్న రామచంద్రపురం పట్టణ మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు ఎంతో గర్వంగా చెప్పారు. తన తమ్ముడు బుల్లీశ్వర ప్రసాద్ కుమార్తె మౌక్తిక చిన్నతనం నుండి చదువులో మంచి ప్రతిభ పాటవాలు చూపిస్తుందని, ఇప్పటి వరకు కూడా అమెరికాలో ప్రతిష్ఠాత్మక స్కూల్స్ గా చెప్పబడే "బ్లూ రిబ్బన్", "మాగ్నెట్ స్కూల్స్" లో విద్యాభ్యాసం చేసి , ప్రస్తుతం కూడా ప్రతీష్టాత్మకమయిన ఐవీ లీగ్ యూనివర్సిటీలో చదువుకునే అవకాశం రావడం మా కుటుంబానికి ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియచేసారు. మౌక్తిక అమెరికాలో స్థిరపడిన కూడా మన తెలుగింటి సంప్రదాయాలు మరియు కుటుంబ విలువలని పాటిస్తుందని చెప్పారు. చిన్న నాటి నుండి తల్లితండ్రులైన బుల్లీశ్వర ప్రసాదులు శేష శ్రీదేవిల ప్రోత్సాహం తోపాటు పాఠశాలలో అధ్యాపకుల దిశానిర్దేశం తనకు ఎంతగానో ఉపయోగపడిందని, మౌక్తిక ఈసంధర్భంగా తనకి తెలియచేసినట్లు ఆయన ఎంతో ఉత్సాహంగా తెలియచేసారు. మౌక్తిక నాయనమ్మ వారి కుటుంబ సభ్యులు ఈసందర్భంగా హర్షానిరేకాతాలు వ్యక్తం చేశారు. మౌక్తిక చదువుల్లో బాగా రాణించి ముందు ముందు ఉన్నత స్థానానికి చేరాలని కనకాల వారి కుటుంబంతో పాటు రామచంద్రపురంలో అటు అమెరికాలోని వారి బంధు మిత్రులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు



# స్పోర్ట్స్ న్యూస్

## కోహ్లీ గురించి ఎంత పెద్ద మాటన్నావ్ సాల్ట్ – తిట్టిపోస్తున్న ఫ్యాన్స్!



ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఆడిన 10 మ్యాచుల్లో ఏడింటిలో గెలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అయితే ఆర్సీబీ ఇంత మంచి ప్రదర్శన చేయడానికి కారణం వాళ్ల ఓపెనర్లు. ఓవైపు విరాట్ కోహ్లీ యాంకర్ పాత్ర చేస్తుండగా, మరోవైపు ఫిల్ సాల్ట్ దూకుడుగా ఆడుతూ ఆకట్టుకుంటున్నాడు. అయితే తాజాగా అతడి విరాట్ కోహ్లీతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడి విమర్శలకు గురయ్యాడు. కోహ్లీ అభిమానులు అతడిని తెగ ట్రోల్ చేస్తున్నారు.'ఓ సారి నువ్వు ఐపీఎల్ లో ఫ్రెండ్స్ ఉండరు అని చెప్పావ్ కదా.. మరి నువ్వు ఇప్పుడు విరాట్ తో ఓపెనింగ్ చేస్తున్నావు కదా, మీరు ఫ్రెండ్సా కాదా?'... 'అవును మేం కొలిగ్స్' అని ఫిల్ సాల్ట్ సమాధానమిచ్చాడు. 'అంటే కోహ్లీ ఫ్రెండ్ కాదు, కేవలం కొలిగ్ అని చెబుతున్నావ్ అంతే కదా' అని హోస్ట్ తిరిగి అన్నాడు. ఆ వెంటనే 'నేను ఎవరెవరితో కలిసి క్రికెట్ ఆడానో వాళ్లంతా నా ఫ్రెండ్స్. ఈ ఇంటర్వ్యూలో మీకు ఎక్స్ ట్రా స్టఫ్ ఇవ్వాలనుకోవట్లేదు, అందుకే ఇలా చెప్పాను' అంటూ మళ్లీ తిరిగి సమాధానమిచ్చాడు. అయితే ఫిల్ సాల్ట్ చెప్పిన ఈ సమాధానం కొంతమంది క్రికెట్ అభిమానులకు, కోహ్లీ ఫ్యాన్స్ కు నచ్చలేదు. ఫ్రెండ్ కాదు కేవలం కొలిగ్ అని అంటావా అంటూ విమర్శిస్తున్నారు.సాల్ట్ ను మెగా వేలంలో ఆర్సీబీ రూ.11.5 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఈ సీజన్ లో అతడు మంచి ఫామ్ లో ఉన్నాడు. ఆడిన 9 ఇన్నింగ్స్ లో 168.30 స్ట్రైక్ రేటుతో 239 పరుగులు చేశాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలానే విరాట్ కోహ్లీ కూడా జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఆడిన 10 ఇన్నింగ్స్ లో 63.28 సగటు, 138.87 స్ట్రైక్ రేటుతో 443 పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉండగా... నాలుగు ఛేజింగ్ లో వచ్చినవే. ఇంకా ఆరెంజ్ క్యాప్ రేసులో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ టాప్ లో ఉన్నాడు.

## వైభవ్ సూర్యవంశీ మోసం చేశాడా? – వయసు 14 కాదా? – అసలు నిజమిదే!

వైభవ్ సూర్యవంశీ.. ఈ పేరును క్రికెట్ అభిమానులు అస్సలు మరిచిపోలేరు. ఎందుకంటే గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులో 14 ఏళ్ల ఈ బుడ్డోడు.. ఐపీఎల్‌లోనే అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా నిలిచాడు. కేవలం 35 బంతుల్లోనే శతకం బాది.. టీ20ల్లో సెంచరీ చేసిన యంగెస్ట్ క్రికెటర్ గానూ నిలిచాడు. ఇంకా పలు రికార్డును కూడా అందుకున్నాడు.అయితే వైభవ్ బ్యాటింగ్ స్కిల్స్, సిక్సర్ల హిట్టింగ్ చూసి యావత్ క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఇదే సమయంలో పలు అనుమానాలను లేవనెత్తింది. నిజంగానే వైభవ్ వయసు 14 ఏళ్లేనా అన్న ప్రశ్నలు చాలా మంది మదిలో తిరిగాయి. ఎందుకంటే క్రికెట్ ప్రపంచంలో పలువురు ఆటగాళ్లు తమ వయసు దాచి, పట్టుబడినవారు ఉన్నారు. పైగా వైభవ్ స్వరాష్ట్రం అయిన బిహార్ లోని పలువురు క్రికెటర్లు కూడా వయసు దాచి మోసం చేసిన వాళ్లు ఉన్నారు! అందుకే చాలా మందికి వైభవ్ వయసుపై అనుమానం తలెత్తింది.ఈ నేపథ్యంలో వైభవ్ వయసు నిజంగానే 14 ఏళ్లు అని నిరూపించే ఫొటోలను మీ ముందుకు తీసుకొచ్చాం. ఈ పిక్స్ అతడి వయసును నిర్ధారిస్తున్నాయి. మొదటి పిక్.. 2017లో దిగింది. ఆ సమయంలో ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆర్పీఎస్ – కేకేఆర్ మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచుకు తండ్రితో కలిసి హాజరయ్యాడు వైభవ్. అప్పుడు అతడి వయసు 6 ఏళ్లు. ఇదే విషయాన్ని అప్పటి ఆర్పీఎస్ యజమాని గోయెంకా స్పష్టం చేశారు. ఈ ఫొటోను కూడా ఆయనే పోస్ట్ చేశారు. మరో ఫొటోలో వైభవ్ ఓ ట్రిప్ లో ఉన్నాడు. అప్పుడు అతడి వయసు 9 ఏళ్లు. ఇంకో ఫొటోలో వైభవ్ మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డు పట్టుకుని ఉన్నాడు. ఇది 2022లో దిగింది. అప్పుడు అతడి వయసు 11 ఏళ్లు. ఈ ఫొటోలన్నీ గమనిస్తే అతడి వయసు ఇప్పుడు 14 ఏళ్ల నిజమేనని అర్థమవుతుంది.వైభవ్ సూర్యవంశీ తండ్రి సంజీవ్ సూర్యవంశీ.. తన కొడుకు వయసు గురించి వస్తోన్న ఆరోపణలను ఖండించాడు. బీసీసీఐ అఫీషియల్ గా వైభవ్ కు 8 ఏళ్ల వయసులో బోన్ టెస్ట్ నిర్వహించి వయసు కరెక్టేనని కన్ఫామ్ చేసిందని చెప్పాడు.





## రహానెకు గాయం – ఇప్పుడు అతడి పరిస్థితి ఎలా ఉందంటే?

ఐపీఎల్ 2025లో భాగంగా జరిగిన తాజా కీలక మ్యాచులో కోల్‌కతా నైట్‌రైడర్స్ విజయం సాధించింది. 14 పరుగుల తేడాతో దిల్లీ క్యాపిటల్స్ పై గెలుపొందింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం చేసుకుంది. అయితే విజయోత్సాహంలో ఉన్న కేకేఆర్ కు భారీ ఎదురుదెబ్బ తగలింది! ఆ జట్టు కెప్టెన్ రహానెకు గాయమైంది.దిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచులోనే రహానెకు దెబ్బ తగిలింది. బంతిని ఆపే ప్రయత్నంలో అతడి చేతికి దెబ్బ తాకింది. 12వ ఓవర్ మొదటి బంతికి ఈ సంఘటన చోటు చేసుకుంది. దిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ ఫాఫ్ డుప్లెసిస్ కు యాండ్రూ రసెల్ హాఫ్ వోలీ ఔట్ సైడ్ మీదుగా బంతిని సంధించాడు. దాన్ని ఫాఫ్ డుప్లెసిస్ ముందుకొచ్చి ఎక్స్ ట్రా కవర్ మీదుగా బాదాడు. ఆ బంతినే రహానె ఆపేందుకు ప్రయత్నించాడు. కానీ బాల్ అతడి చేతి వేలికి బలంగా తాకి రక్తం వచ్చింది. బంతి తగలగానే అతడు నొప్పితో విలవిలలాడాడు.దీంతో వెంటనే మైదానంలోకి ఫిజియోలు వచ్చి రహానెను బయటకు తీసుకెళ్లారు. ఆ వెంటనే నరైన్ బాధ్యత తీసుకుని మ్యాచును ముందుకు తీసుకెళ్లాడు. తన(27, 3/29) ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయడంతో మ్యాచును మలుపు తిప్పి జట్టుకు విజయాన్నందించాడు. దిల్లీ క్యాపిటల్స్ పై ఒత్తిడి తీసుకొచ్చి కేకేఆర్ ను గెలిపించాడు.కాగా, ఈ మ్యాచులో నెం.3లో దిగిన రహానె దూకుడు ప్రదర్శన చేశాడు. 14 బంతుల్లో నాలుగు బౌండరీలు, ఓ సిక్స్ సాయంతో 26 పరుగులు చేశాడు. ఆ తర్వాత రఘువంశీ (44; 32 బంతుల్లో 4x4, 6x2), రింకు సింగ్ (36; 25 బంతుల్లో 4x4, 6x1) అద్భుతంగా రాణించారు. అయితే దిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ ఆఖరి ఓవర్లో అద్భుతంగా బౌలింగ్ చేసి కేకేఆర్ ను 204 స్కోరుకు కట్టడి చేశాడు. అయితే మ్యాచ్ అయ్యాక తన చేతికి తగలిన గాయంపై రహానె మాట్లాడాడు. తాను బానే ఉన్నట్లు స్పష్టత ఇచ్చాడు. కానీ మెడికల్ స్టాఫ్ మాత్రం.. పూర్తిగా చెక్ చేశాకే రహానె తర్వాతి మ్యాచులో ఆడాలా వద్దా క్లారిటీ ఇస్తామని తెలిపింది.



## లెజెండరీ షూటింగ్ కోచ్ సన్నీ థామస్ కన్నుమూత




కొట్టాయం: ప్రఖ్యాత షూటింగ్ కోచ్, మాజీ జాతీయ చాంపియన్ సన్నీ థామస్‌కన్నుమూశారు. ఆయన వయసు 83 ఏళ్లు. సన్నీ థామస్ షూటింగ్ జట్టుకు కోచ్‌గా ఉన్న సమయంలో భారత్ అనేక టోర్నీల్లో అత్యద్భుత ప్రదర్శన ఇచ్చింది. కొట్టాయంలోని ఉజావూర్ ఇంట్లో ప్రాణాలు విడిచారు. బ్రేక్ ఫాస్ట్ చేసిన తర్వాత అతనికి స్ట్రోక్ వచ్చినట్లు గుర్తించారు. ఆ సమయంలో ఆయన భార్య జోసమ్మ అక్కడే ఉన్నారు. తండ్రి సన్నీ థామస్ గుండెపోటుతో మృతిచెందినట్లు కొడుకు మనోజ్ సన్నీ పేర్కొన్నాడు.కొట్టాయం జిల్లాలోని తిడనాడ్‌లో సెప్టెంబర్ 26, 191లో ఆయన జన్మించారు. రైఫిల్ షూటింగ్‌లో ఆయన జాతీయ చాంపియన్. అకాడమిక్స్‌లో ఇంగ్లీష్ బోధించేవారు. 1993 నుంచి 2012 వరకు భారత షూటింగ్ బృందానికి కోచ్‌గా చేశారాయన. ఆయన కోచ్‌గా ఉన్న సమయంలో ఇండియా .. ఒలింపిక్స్, వరల్డ్, ఏషియన్ , కామన్‌వెల్త్ గేమ్స్‌లో అనేక పతకాలు సాధించింది. 108 బంగారు, 74 సిల్వర్, 53 కాంస్య పతకాలు సాధించింది. రైఫిల్ 3 పొజిషన్ ఓపెన్ సైట్ ఈవెంట్‌లో నేషనల్ చాంపియన్‌గా నిలిచాడతను.కొట్టాయం రైఫిల్ క్లబ్‌లో అతను షూటింగ్ ప్రారంభించాడు. సన్నీ థామస్ జాతీయ కోచ్‌గా ఉన్న సమయంలో.. అనేక మంది యువ షూటర్లు ఆవిర్భవించారు. 2004 ఏథేన్స్ ఒలింపిక్స్‌లో మేజర్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్(సిల్వర్), 2008లో అభినవ్ బింద్రా(గోల్డ్), 2021 లండన్ ఒలింపిక్స్‌లో విజయ్ కుమార్(సిల్వర్), గగన్ నారంగ్(బ్రాంజ్)లు పతకాలు అందుకున్నారు.

## భారత జట్టు జరిమానా విధించిన ఐసీసీ.. ఇంతకీ ఏం జరిగిందంటే..?




శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు సిరీస్ తొలి మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణం టీమిండియా వుమెన్స్ జట్టుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జరిమానా విధించింది. ఆదివారం కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. భారత జట్టుకు ఐసీసీ మ్యాచ్ ఫీజులో ఐదు శాతం జరిమానా విధించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 రూల్‌ని ఉల్లంఘించిందని.. నిర్ణీత సమయంలో బౌలింగ్ చేయలేకపోవడంతో మ్యాచ్‌లో ఐదుశాతం జరిమానా విధించనున్నట్లు పేర్కొంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇందుకు అంగీకరించిందని పేర్కొంది. ముక్కోణపు సిరీస్‌లోని రెండు మ్యాచుల్లో భారత జట్టు విజయం సాధించింది. ఆదివారం కొలంబోలో జరిగిన మ్యాచ్‌ను వర్షం కారణంగా 39 ఓవర్లకు కుదించారు.టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన శ్రీలంక మహిళల జట్టు 38.1 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. ఆ తర్వాత భారత జట్టు 29.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 149 పరుగులు చేసి మరో 56 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను నెగ్గింది. ఆఫ్ స్పిన్నర్ రాణా 31 పరుగులకు 3 వికెట్లు తీయగా.. ఎడమచేతి వాటం స్పిన్నర్ చరణిని 26 పరుగులు ఇచ్చి రెండు వికెట్ల పడగొట్టింది. సీనియర్ ఆఫ్ స్పిన్నర్ దీప్తి శర్మ కూడా 5.1 ఓవర్లలో 22 పరుగులకు రెండు వికెట్లు తీసింది. ముక్కోణపు సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను భారత జట్టు 15 పరుగుల తేడాతో ఓడించింది. మంగళవారం కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో ప్రతీకా రావల్ అర్ధ సెంచరీ రాణించడంతో భారత్ 50 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌట్ అయింది. తాజ్మిన్ బ్రిట్స్ అత్యధికంగా 109 పరుగులు చేసింది. స్నేహ్ రాణా ఐదు వికెట్లు పడగొట్టగా, అరుంధతి రెడ్డి, శ్రీ చరణి, దీప్తి శర్మకు తలా ఒక వికెట్ దక్కింది.

## స్టన్నింగ్ క్యాచ్ పట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డర్..



న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డర్ దుశమంత చమీరా అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఐపీఎల్(ఎఖఒ)లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో అతను ఆ క్యాచ్ అందుకున్నాడు. కేకేఆర్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌ను మిచెల్ స్టార్క్ వేశాడు. వరుస బంతుల్లో స్టార్క్ వికెట్లను తీసుకున్నాడు. అయితే ఆ ఓవర్ నాలుగో బంతికి అంకుల్ రాయ్ ఓ ఫ్లిక్ షాట్ ఆడాడు. బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్‌లో అతను ఆ షాట్ కొట్‌ఆడు. అయితే డీప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న చమీరా.. కొంత దూరం ముందుకు పరుగెత్తి క్యాచ్‌ను పట్టేశాడు. లంక ప్లేయర్ చమీరా రన్నింగ్‌లోనే ముందు డైవ్ చేశాడు. గాలిలో ముందుకు దూకుతూ స్టన్నింగ్ క్యాచ్ పట్టుకున్నాడు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతున్నది.

## '64 లేనోడు..' – మాజీ క్రికెటర్‌పై మండిపడ్డ కోహ్లీ సోదరుడు

విరాట్ కోహ్లీ సోదరుడు వికాస్ గురించి క్రికెట్ అభిమానులకు తెలిసే ఉంటుంది. అప్పుడప్పుడు కోహ్లీ ఆడే మ్యాచులకు అతడు హాజరవుతుంటాడు. అయితే తాజాగా వికాస్.. భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్‌పై తీవ్ర విమర్శలు చేశాడు. సోషల్ మీడియా వేదికగా అతడికి చురకలు అంటించాడు. ఎందుకంటే?సంజయ్ మంజ్రేకర్.. గత కొద్ది రోజులుగా విరాట్ కోహ్లీని టార్గెట్ చేస్తూ పరోక్షంగా వ్యాఖ్యలు చేస్తోన్న సంగతి తెలిసిందే. కోహ్లీ.. ఐపీఎల్ 2025లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ల జాబితాలో ఉన్నప్పటికీ.. మంజ్రేకర్ ఐపీఎల్ 2025 టాప్ 10 బ్యాటర్ల జాబితాలో కోహ్లీకి చోటు కల్పించలేదు. విరాట్ పేరు లేకుండానే ఇతర ఆటగాళ్ల పేర్లతో జాబితాను పోస్ట్ చేశాడు. ఆ తర్వాత ఆర్సీబీ.. ఒక్కడిపైనే ఆధారపడాల్సిన అవసరం లేదంటూ, ఆ జట్టు విజయాలకు కారణం బౌలర్లని మరో పోస్ట్ పెట్టాడు. ఇంకా ఈ ఐపీఎల్ సీజన్‌లో కోహ్లీ స్ట్రైక్ రేట్‌పై కూడా విమర్శలు చేశాడు.ఈ పోస్టులు అన్నీ సోషల్ మీడియాలో ఇప్పటికే వివాదానికి దారితీశాయి. కోహ్లీ, ఆర్సీబీ అభిమానులంతా సంజయ్ మంజ్రేకర్ పై మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే మళ్లీ.. విరాట్– బుమ్రా మధ్య జరిగే ఫైట్ ను 'బెస్ట్ వర్సెస్ బెస్ట్'గా పరిగణించలేమని అన్నాడు. దీంతో ఇంత వరకు సహనంగా ఉన్న వికాస్.. ఇప్పుడు మంజ్రేకర్ పై మండిపడ్డాడు. వన్డేల్లో 64 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేసిన మంజ్రేకర్... 200+ స్ట్రైక్‌రేట్‌తో సులభంగా పరుగులు చేసేవారిని చులకన చేసి మాట్లాడతాడు అని తిరిగి విమర్శలు చేశాడు.కాగా, కోహ్లీ ఈ సీజన్‌లో ఆడిన పది మ్యాచుల్లో ఏకంగా 6 హాఫ్ సెంచరీలు చేశాడు. 443 పరుగులు చేశాడు. అందులో 39 ఫోర్లు, 13 సిక్సులు ఉన్నాయి. ఆరెంజ్ క్యాప్ లిస్టులో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఆర్సీబీ.. ఆడిన 10 మ్యాచుల్లో ఏడింటిలో విజయం సాధించింది. మూడింటిలో ఓటమి చెందింది. ఆరు విజయలు బయట మైదానంలో నమోదు చేసింది.



# చుండ్రుతో జుట్టు ఊడిపోతుందా?

## అయితే ఈ హెయిర్ ప్యాక్ ట్రై చేయండి !



చుండ్రు అనేది ఒక సాధారణ సమస్య. ఇది జుట్టు కుదుళ్లపై చనిపోయిన చర్మ కణాలు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల వస్తుంది. ఇది దురద, చికాకు మరియు తెల్లటి పొలుసులుగా కనిపిస్తుంది. చుండ్రు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిల్లో ప్రధానంగా పొడి చర్మం, జిడ్డు చర్మ, మలాసేజియా అనే ఫంగస్, కొన్ని చర్మ వ్యాధులు (సోరియాసిస్, తామర), కొన్ని రసాయనాలకు గురికావడం వల్ల చుండ్రు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చుండ్రు ఎక్కువైతే జుట్టు సమస్య పెరుగుతుంది. తద్వారా ఎక్కువగా జుట్టు రాలే అవకాశం ఉంది. అయితే కొన్ని రకాల హెయిర్ ప్యాక్స్ ద్వారా చుండ్రు సమస్యలను తగ్గించుకోచ్చు. కోడిగుడ్డు తెల్లసొన , హెన్నా హెయిర్ ప్యాక్ కోడిగుడ్డు తెల్లసొన , హెన్నా రెండూ జుట్టుకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. చుండ్రును తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి. కోడిగుడ్డు తెల్లసొన ప్రోటీన్లకు గొప్ప మూలం. ఇది జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది చర్మంపై అదనపు నూనెను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా ఒక సహజమైన కండీషనర్. ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. ఇది చర్మం యొక్క జూఊ ను సమతుల్యం చేయడానికి కూడా సహాయపడుతుంది, ఇది చుండ్రును నివారించడంలో సహాయపడుతుంది. హెన్నాలో యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి, ఇవి చుండ్రుకు కారణమయ్యే ఫంగస్‌ను చంపడానికి సహాయపడతాయి. 'ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" హెయిర్ ప్యాక్ ఎలా తయారు చేయాలి? ఈ హెయిర్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. మీకు కావలసిందల్లా కొన్ని సాధారణ పదార్థాలు: "ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!" ఖనీలివతీవట ఃఎ1 కోడిగుడ్డు తెల్లసొన 2 టేబుల్ స్పూన్ల హెన్నా పొడి 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం (ఐచ్ఛికం) కొద్దిగా నీరు తయారీ విధానం: ఒక గిన్నెలో కోడిగుడ్డు తెల్లసొన మరియు హెన్నా పొడి వేసి బాగా కలపండి. నిమ్మరసం వేసి మళ్ళీ కలపండి. నిమ్మరసం చుండ్రును తగ్గించడంలో సహాయపడుతుంది, కానీ ఇది జుట్టును పొడిగా కూడా చేస్తుంది. కాబట్టి మీకు పొడి జుట్టు ఉంటే, నిమ్మరసం వేయకపోవడమే మంచిది. పేస్ట్ చాలా చిక్కగా ఉంటే, కొద్దిగా నీరు వేసి కలపండి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకు మరియు కుదుళ్లకు పట్టించండి. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. గోరువెచ్చని నీటితో మరియు తేలికపాటి షాంపూతో కడగండి. "రాత్రుళ్ళు అసలే నిద్రపోలేకపోతున్నారా? ఇలా చేస్తే మీకు సుఖమైన నిద్ర!" ఉత్తమ ఫలితాల కోసం, వారానికి ఒకసారి ఈ హెయిర్ ప్యాక్ ఉపయోగించండి. మీకు పొడి జుట్టు ఉంటే, హెయిర్ ప్యాక్‌లో కొద్దిగా ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె వేయవచ్చు. హెయిర్ ప్యాక్ వేసుకున్న తర్వాత మీ జుట్టును కనీసం 24 గంటల వరకు షాంపూ చేయవద్దు. మీకు హెన్నా అలర్జీ ఉంటే, ఈ హెయిర్ ప్యాక్ ఉపయోగించవద్దు. ఇతర చుండ్రు నివారణలు: కోడిగుడ్డు తెల్లసొన . హెన్నా హెయిర్ ప్యాక్‌తో పాటు, చుండ్రును తగ్గించడానికి మీరు ప్రయత్నించగల అనేక ఇతర నివారణలు ఉన్నాయి. వాటిల్లో టీ ట్రీ ఆయిల్ ఒకటి. టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది చుండ్రుకు కారణమయ్యే ఫంగస్‌ను చంపడానికి సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మం యొక్క జూఊ ను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. మెంతులలో యాంటీ ఫంగల్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. వేపలో యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ంటలవతీబితిబవఎవనిబి చుండ్రు ఒక సాధారణ సమస్య, కానీ దీనిని సులభంగా నివారించవచ్చు. పైన పేర్కొన్న నివారణలను ప్రయత్నించండి మరియు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోండి. మీకు తీవ్రమైన చుండ్రు ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# కళ్ళవాపు, నొప్పి... ఆర్థరైటిస్ తో సంబంధం!



ఆర్థరైటిస్ తో బాధపడుతున్నారా? కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు ఉన్నా పెయిన్ కిల్లర్లు వేసుకుంటూ నిర్లక్ష్యం చేస్తున్నారా? అయితే అది ఏమాత్రం మంచిది కాదు. ఇక ఆర్థరైటిస్ ఉంటే శరీర భాగాలలో వాపు, నొప్పి దీర్ఘకాలికంగా కలుగుతుంది అనే విషయం ప్రతి ఒకరు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఆర్థరైటిస్ ను నిర్లక్ష్యం చేయటం డేంజర్ అని తెలుసుకోవాలి. ఆర్థరైటిస్ తో కంటి సమస్యలు ఆర్థరైటిస్ ప్రధానంగా చేతులు, కాళ్లు, మణికట్టు, పాదాలు వంటి శరీరంలోని కీళ్ళను ప్రభావితం చేస్తుందని చాలామంది భావిస్తారు. కానీ కొన్నిసార్లు ఇది కళ్ళతో సహా ఇతర శరీర భాగాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఆర్థరైటిస్ కళ్ళను చాలా దారుణంగా ప్రభావితం చేస్తుంది. ఆర్థరైటిస్ తో బాధపడేవారు కంటి సమస్యలను కూడా ఎదుర్కొంటారు. ఇది ఎముకల చివరలను కప్పి ఉంచే బంధన కణజాలాన్ని దెబ్బతీస్తుంది. "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" ఆర్థరైటిస్ తో డ్రై ఐ సమస్య ఈ బంధన కణజాలం ఎక్కువగా కొలాజిన్ అనే పదార్థంతో తయారవుతుంది. ఇక ఆర్థరైటిస్ తో బాధపడుతున్న వారు చాలామంది కళ్ళు పొడిబారుతున్న సమస్యలను ఎదుర్కొంటారు. ఇది పురుషులతో పోల్చుకుంటే మహిళల్లోనే ఎక్కువగా ఉంటుంది. దీనిని చికిత్స చేయకుండా వదిలేస్తే డ్రై ఐ సమస్య అసౌకర్యంగా ఉండటమే కాకుండా ఇన్ఫెక్షన్లు మరియు కార్నియల్ మచ్చలకు దారితీస్తుంది. ఆర్థరైటిస్ ను కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చెయ్యొద్దు ఆర్థరైటిస్ తో బాధపడే వారిలో కళ్ళ వాపు విపరీతమైన నొప్పి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఇది దృష్టి సమస్యలకు దారితీస్తుంది. తీవ్రమైన కంటినొప్పిని కలిగిస్తుంది. వెలుగును చూడలేనంత సున్నితంగా కంటిని మారుస్తుంది. కాబట్టి ఆర్థరైటిస్ తో బాధపడేవారు కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ఒక్కోసారి ఆర్థరైటిస్ కారణంగా గ్లోకోమా సమస్యతో కూడా బాధపడే ప్రమాదం ఉంటుంది. చూపు కోల్పోయే ప్రమాదం.. తస్మాత్ జాగ్రత్త కంటిపైన విపరీతమైన ఒత్తిడి పెరిగి కంటి నరాలు దెబ్బతింటాయి. ఆప్టిక్ నరాలు దెబ్బ తినడం వల్ల దృష్టి నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. ఒక్కోసారి చూపు కోల్పోయే ప్రమాదం వస్తుంది. కనుక ఆర్థరైటిస్ బాధితులు కళ్ళ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. నేత్ర వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవడం మాత్రమే కాకుండా ఆర్థరైటిస్ ను కంట్రోల్ చేయడానికి తప్పనిసరిగా మందులు వాడాలి.

# ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!

ప్రతిరోజు మనం కచ్చితంగా స్నానం చేయాల్సిందే. ఎక్కడెక్కడో తిరిగివస్తాం. దీంతో దుమ్ము, ధూళి శరీరానికి అతుక్కుపోతాయి. చాలామంది రాత్రివేళ స్నానం చేయకుండా నిద్రపోతారు. కచ్చితంగా రెండుపూటలా స్నానం చేస్తేనే మంచి ఆరోగ్యం మన సొంతమవుతుంది. స్నానానికి సుబ్బ తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు. సబ్బుతోనే అందరూ స్నానం చేస్తుంటారు. ఎక్కడో మారుమూల పల్లెటూళ్లోను, ఇంకెక్కడో సున్నిపిండితో, శనగపిండితో, ఆయుర్వేద మూలికలతో తయారుచేసినవాటితో స్నానం చేసేవారు ఉంటారు. సబ్బుతో స్నానం చేయడంవల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం. కలిగే నష్టాలు సబ్బు మన రోజువారి జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది చర్మాన్ని శుభ్రపరచి, బ్యాక్టీరియాను తొలగించడానికి సహాయపడుతుంది. అయితే, అతిగా సబ్బు వాడటం వల్ల చర్మం పొడిబారడం, చికాకు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చర్మం పొడిబారడం... సబ్బు చర్మంపై ఉన్న సహజ నూనెలను తొలగించడం వల్ల చర్మం పొడిబారి, దురద రావడం, చిటకలు రావడం జరుగుతుంది. చర్మం జూఊ స్థాయిలో మార్పు... సబ్బు చర్మం జూఊ స్థాయిని మారుస్తుంది. ఇది చర్మం రక్షణ కవచాన్ని దెబ్బతీసి, బ్యాక్టీరియా సంక్రమణకు దారితీస్తుంది. ఎక్జిమా, చర్మం అలర్జీలు... కొంతమందికి సబ్బులోని రసాయనాల పట్ల అలర్జీ ఉంటుంది. ఇది ఎక్జిమా, చర్మం ఎర్రబడటం, దురద వంటి సమస్యలకు దారితీస్తుంది "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" చర్మం ముడతలు పడుతుంది చర్మం



ముడతలు పడటం... అధికంగా సబ్బు వాడటం వల్ల చర్మం ముడతలు పడే ప్రక్రియ వేగంగా జరుగుతుంది. చర్మం సహజ రక్షణ కవచం దెబ్బతింటుంది... చర్మంపై ఉండే సహజ నూనెలు, బ్యాక్టీరియా చర్మాన్ని రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సబ్బు వాడటం వల్ల ఈ రక్షణ కవచం దెబ్బతింటుంది. మృదువైన సబ్బును ఎంచుకోండి... కఠినమైన సబ్బుల కంటే మృదువైన సబ్బులు చర్మానికి హాని కలిగించవు. జూఊ బ్యాలెన్స్ సబ్బును ఎంచుకోండి... చర్మం జూఊ స్థాయిని కాపాడే సబ్బులను ఎంచుకోవాలి. పారబెన్స్, సల్ఫేట్స్ లేని సబ్బులను ఎంచుకోకపోతే వీటిల్లో ఉండే రసాయనాలు చర్మానికి హాని కలిగిస్తాయి. సహజ సబ్బులను ఎంచుకోండి... ఆవాలు, వేప, కలబంద వంటి సహజ పదార్థాలతో తయారైన సబ్బులు చర్మానికి మంచివి. ఎప్పుడు సబ్బు వాడకూడదంటే.. చర్మం చాలా పొడిగా ఉన్నప్పుడు... పొడి చర్మం ఉన్నవారు రోజుకు ఒకసారి మాత్రమే సబ్బు వాడాలి. చర్మంపై ఏదైనా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు... ఇన్ఫెక్షన్ ఉన్న చర్మంపై సబ్బు వాడటం వల్ల ఇన్ఫెక్షన్ మరింత తీవ్రమవుతుంది. చర్మం చాలా సున్నితంగా ఉన్నప్పుడు... సున్నితమైన చర్మం ఉన్నవారు సబ్బు బదులు క్లెన్సర్‌లను వాడాలి. సబ్బు మన శరీరాన్ని శుభ్రపరచడానికి ఉపయోగపడుతుంది అయితే, అతిగా వాడటం వల్ల చర్మానికి హాని కలిగిస్తుంది. కాబట్టి, సబ్బును జాగ్రత్తగా ఎంచుకుని, తగిన మోతాదులో వాడాలి. చర్మ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే, చర్మ వైద్యునిని సంప్రదించడం ఉత్తమం.


# అన్నం తినేటప్పుడు, తిన్న తర్వాత మంచినీరు తాగుతున్నారా? ఇది తెలుసుకోండి!

మనిషి శరీరానికి మంచినీరు ఎంతో అవసరం. ఆహారం లేకపోయినా జీవించవచ్చుకానీ నీరు లేకుండా జీవించలేం. అందుకే మంచినీటికి అంత ప్రాధాన్యత. ఇప్పటికీ మంచినీటి కోసమే దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా నీటికోసమే యుద్ధాలు జరగబోతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కనీసం ప్రతిరోజు 8 గ్లాసుల నీరు లేదంటే 3 నుంచి 4 లీటర్ల మంచినీరు తాగుతుండాలని వైద్యులు చెబుతుంటారు. భోజనం చేసే సమయంలో ఎక్కువమంది మంచినీరు తాగుతుంటారు. అందులోను చాలా ఎక్కువగా తాగుతుంటారు. మరికొందరు తిన్న వెంటనే తాగుతారు. వాస్తవానికి ఇలా తాగకూడదు. ఈ రెండూ తప్పుడు నిర్ణయాలే. ఇలా తాగాలని ఏ వైద్యులు చెప్పలేదు. తినేటప్పుడు, తిన్న తర్వాత మంచినీరు తాగడంవల్ల కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటిగురించి తెలుసుకుందాం. తినేటప్పుడు నీరు తాగితే ఏమవుతుంది? జీర్ణక్రియ మందగిస్తుంది... నీరు జీర్ణరసాలను పలుచన చేస్తుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. పోషకాలు శోషణం తగ్గుతుంది... జీర్ణం సరిగా జరగకపోతే ఆహారంలోని పోషకాలు శరీరంలోకి సరిగ్గా అవసోషణ అవవు. కడుపు ఉబ్బరం, గ్యాస్... నీరు జీర్ణవ్యవస్థలోని వాయువులను పెంచి కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు దారితీస్తుంది. ఎసిడిటీ... కొంతమందికి ఎసిడిటీ సమస్య మరింత తీవ్రమవుతుంది. ఇ'ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" నీరు ఎప్పుడు తాగాలంటే? భోజనానికి 30 నిమిషాల ముందు... భోజనానికి 30 నిమిషాల ముందు ఒక గ్లాసు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. భోజనం తర్వాత 30 నిమిషాల తర్వాత... భోజనం పూర్తయిన తర్వాత కనీసం 30 నిమిషాల వ్యవధి ఉండాలి. ఆ తర్వాతే నీరు తాగాలి. కొన్ని రకాల ఆహారాలను తిన్న తర్వాత వెంటనే నీరు తాగడం వల్ల ఎక్కువ సమస్యలు ఉండవు. ఒకేసారి ఎక్కువ నీరు తాగకూడదు. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఆ ప్రకారం మంచినీరు తీసుకోవాలి. అన్నం తినేటప్పుడు లేదా తిన్న వెంటనే నీరు తాగడం ఆరోగ్యకరమైన అలవాటు కాదు. జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి, పోషకాలు సరిగ్గా శోషణ అవ్వడానికి భోజనానికి ముందు లేదా తర్వాత కొంత సమయం తీసుకొని నీరు తాగడం మంచిది.



# రోజూ నాలుగు ఈ ఆకులు తినండి.. మీ ఆరోగ్యంలో గొప్ప మ్యాజిక్ చూస్తారు.!

పుదీనా ఒక సుగంధ భరితమైన, బహుళ ప్రయోజనకరమైన మొక్క దీనిని వంటలలో, టీలలో, అనేక ఇతర ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. పుదీనాలో అనేక పోషకాలు , ఔషధ గుణాలు ఉన్నాయి, ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి6, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. తరచూ పుదీనాను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పుదీనా ఆరోగ్య ప్రయోజనాలు: పుదీనా జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం, కడుపు నొప్పిని తగ్గిస్తుంది. పుదీనాలోని మెంథాల్ అనే సమ్మేళనం జీర్ణశయాంతర కండరాలను సడలించడం ద్వారా జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల వికారం, వాంతులను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రయాణ సమయంలో వచ్చే వికారం , గర్భిణీ స్త్రీలలో ఉదయం వేళ వచ్చే వికారం కోసం ఇది ఒక సహజ నివారణగా ఉపయోగపడుతుంది. పుదీనా నోటి దుర్వాసనను పోగొడుతుంది. చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. అందుకే దీనిని టూత్‌పేస్ట్‌లు, మౌత్ వాష్‌లలో ఉపయోగిస్తారు. ంశ్రీబనీ ఖీవజీట "కళ్ళవాపు, నొప్పి... ఆర్థరైటిస్ తో సంబంధం!" పుదీనాలోని మెంథాల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా నూనెను నుదిటిపై రాసుకుంటే తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. పుదీనా శ్వాసకోశ సమస్యలైన జలుబు, దగ్గు, ఆస్తమా మరియు బ్రోన్కైటిస్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది శ్వాసనాళాలను తెరిచి శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. పుదీనాలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పుదీనా యొక్క సువాసన ఒత్తిడిని మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా టీ తాగడం లేదా పుదీనా నూనెను ఉపయోగించడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. పుదీనా చర్మానికి కూడా చాలా మంచిది. ఇది మొటిమలు, మచ్చలు మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనాలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. దీనిని తరచూ తీసుకోవడం వల్ల జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా , ఆకలిని నియంత్రించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది . కొన్ని అధ్యయనాల ప్రకారం, పుదీనా జ్ఞాపకశక్తిని , మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. "ఈ రాశులు 10 రోజుల్లో ధనవంతులవుతారు... మాట తప్పనన్న శుక్రాచార్యులు" పుదీనాను ఎలా తీసుకోవాలి? పుదీనా ఆకులను వేడి నీటిలో వేసి టీ తయారు చేసుకోవచ్చు.




# వెంకటేష్ టైమ్ గ్యాప్ దానికోసమేనా..?



3 దశాబ్దాల కెరీర్.. 75 సినిమాల అనుభవం ఉన్న విక్టరీ వెంకటేష్ అంటే ఫ్యామిలీ ఆడియన్స్ కు విపరీతమైన అభిమానం. వెంకీ సినిమా అంటే చాలు కుటుంబం మొత్తం కలిసి చూసే సినిమా అని ఫిక్స్ అవుతారు. ఐతే పెరిగిన టికెట్ల రేట్ల వల్ల ఫ్యామిలీ అంతా థియేటర్ కి వెళ్లి చూడలేని పరిస్థితి కానీ అదే ఒకప్పుడు వెంకటేష్ సినిమా అంటే చాలు ఫ్యామిలీ అంతా కలిసి చూసేవారు. ఇప్పటికి కూడా వెంకటేష్ సినిమాలు అలానే ఆదరణ పొందుతున్నాయి. ఎఫ్2, ఎఫ్ 3 హిట్ కాగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా 300 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి సెన్సేషనల్ అనిపించుకుంది.సంస్కృతం ఐతే వెంకటేష్ ఒక సూపర్ హిట్ తర్వాత వెంటనే మరో సినిమా చేస్తాడని అనుకోగా సంక్రాంతికి వస్తున్నాం తర్వాత నెక్స్ట్ సినిమాకు టైం తీసుకుంటున్నాడు. వెంకీ నెక్స్ట్ సినిమా రేసులో డైరెక్టర్స్ ఒకరిద్దరు ఉన్నారు. ఐతే వారెవరన్నది క్లారిటీ రావట్లేదు. లాస్ట్ ఇయర్ న్యూ ఏజ్ డైరెక్టర్స్ ని ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశంతో శైలేష్ కొలనుతో సైంధవ్ చేశాడు వెంకటేష్. ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఐతే అనిల్ తో వెంకీ సింక్ బాగా కుదిరింది. అందుకే ఆయనతో సినిమాలు హ్యాట్రిక్ హిట్ సాధించాయి. వెంకటేష్ 77వ సినిమాగా రెండు స్క్రిప్ట్ లు రెడీ అయ్యాయట. వెంకటేష్ కూడా వాటికి సంతృప్తిగా ఉన్నాడట. కానీ ఇంకా బెటర్ మెంట్ కోసమే టైం తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఆల్రెడీ నెక్స్ట్ సంక్రాంతికి అనిల్ చిరు సినిమా వస్తుంది. వాటితో పాటే పెద్ద సినిమాలు ఏవైనా స్లాట్ బుక్ చేసుకుంటాయి. సో వెంకీ సినిమా సంక్రాంతికి వచ్చే ఛాన్స్ లేదు. వెంకటేష్ పర్ఫెక్ట్ ప్లాన్ చేయాలే కానీ ఈ ఇయర్ మరో సినిమా రిలీజ్ చేసే ఛాన్స్ ఉంటుంది. ఎంత పెద్ద సినిమా అయినా వెంకటేష్ తో 3 నెలల్లో షూటింగ్ పూర్తి చేసే ఛాన్స్ ఉంది. మరి వెంకీ ఎందుకోసం వెయిట్ చేస్తున్నాడు అన్నది తెలియదు కానీ ఆలస్యం అమృతం విషం కాబట్టి అమృతం దాటి విష దాకా వెళ్లకముందే సినిమా మొదలు పెడితే బాగుంటుందని అంటున్నారు. మరి వెంకటేష్ నెక్స్ట్ సినిమా ఎవరి డైరెక్షన్ లో వస్తుంది. ఎలాంటి కథతో వస్తాడన్నది తెలుసుకోవాలని దగ్గుబాటి ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

# ఆరెక్స్ బ్యూటీ వాటితోనే సరిపెడుతుందిగా..?




బాలీవుడ్ లో సీరియల్స్ చేస్తూ ఉన్న భామని ఆరెక్స్ 100 తో టాలీవుడ్ కి పరిచయం చేశాడు డైరెక్టర్ అజయ్ భూపతి. పాయల్ రాజ్ పుత్ చేసిన ఆరెక్స్ 100 సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఐతే పాయల్ కన్నా ముందు అజయ్ ఈ పాత్ర చేయాలని తెలుగులో అప్పటికే పాపులారిటీ సంపాదించిన కొందరు హీరోయిన్స్ ని అడిగాడు. కానీ వాళ్లంతా ఆ పాత్రని రిజెక్ట్ చేశారు. ఐతే పాయల్ మాత్రం ఇలాంటి సినిమాతో ఎంట్రీ బాగుంటుందని ఆలోచించి పిక్ చేసుకుంది. ఇక ఆరెక్స్ 100 సినిమా రిలీజ్ తర్వాత పాయల్ రాజ్ పుత్ టాలీవుడ్ లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో హీరోయిన్ పాత్ర పాయల్ తప్ప వేరే ఎవరైనా నాట్ సూటబుల్ అనేలా చేసింది. ఐతే ఆరెక్స్ 100 తర్వాత పాయల్ కి మళ్లీ అదే తరహా పాత్రలు రావడం జరిగింది. ఐతే ఒకటి రెండు పర్వాలేదు కానీ తనని అందరు అలానే చూస్తున్నారని పాయల్ ఫీలైంది. సంస్కృతం కొన్ని సినిమాల్లో మంచి రోల్స్ పడినా అవి సరిగా ఆడకపోవడంతో అమ్మడు కెరీర్ లో వెనకపడింది. ఐతే మళ్లీ ఆరెక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతితోనే మంగళవారం సినిమా చేసింది పాయల్ రాజ్ పుత్. ఆ సినిమాలో తన నటనతో మెస్మరైజ్ చేసింది అమ్మడు. అదేంటో పాయల్ లో కొత్త కోణాన్ని.. ఆమె లోని నటిని అజయ్ భూపతి మాత్రమే గొప్పగా చూపించగలుగుతున్నాడు. ఈ విషయంలో అజయ్ భూపతికి క్రెడిట్ ఇవ్వాల్సిందే. మంగళవారం సినిమాలో పాయల్ నటనతో ఇంప్రెస్ చేసింది. ఐతే ఆ తర్వాత మళ్లీ కెరీర్ ఊపందుకుంటుందని అనుకోగా పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ఐతే పాయల్ ఫ్రీ టైం లో ఎక్కువగా ఫోటో షూట్స్ చేస్తూ కాలం వెళ్లదీస్తుంది. అమ్మడు ఈమధ్య కాలంలో సినిమాల్లో కన్నా ఫోటో షూట్స్ లోనే ఎక్కువ కనిపిస్తుంది. అది పాయల్ ఫ్యాన్స్ కి కాస్త అసంతృప్తిగా ఉంది. అఫ్కోర్స్ సిల్వర్ స్క్రీన్ మీద చేసే గ్లామర్ షో కన్నా ఫోటో షూట్స్ తోనే ఫాలోవర్స్ ఎక్కువ ఎంటర్టైన్ అవుతున్నారు. అయినా కూడా పాయల్ ని మళ్లీ తెర మీద చూడాలని ఉత్సాహ పడుతున్నారు. మంగళవారం 2 ఉంటుందని న్యూస్ వినిపిస్తున్నా అందులో పాయల్ ఉంటుందా లేదా కొత్త హీరోయిన్ ని తీసుకొస్తారా అన్న డౌట్ ఉంది.



# బాహుబలి.. అప్పుడే పదేళ్లయిందా?

: భారతీయ సినిమా చరిత్రలో ఎన్నో క్లాసిక్ సినిమాలు తెరకెక్కాయి. వాటిలో టాలీవుడ్ నుంచి పాతాళ భైరవి, మాయా బజార్, బాహుబలి అని చెప్పుకోదగ్గ సినిమాలు ఉన్నాయి. ఎంపిక చేయదగిన చాలా క్లాసిక్స్ తెలుగు చిత్రసీమలో తెరకెక్కినా కానీ, ఈ డికేడ్ లో బాహుబలి విస్మరించలేనిది. క్లాసిక్ డేలో పాతాళ భైరవి, మాయా బజార్ చిత్రాలు ప్రపంచస్థాయిలో పేరెన్నిక గన్న చిత్రాలుగా గుర్తింపును తెచ్చుకున్నారు. ఇక ఈ దశాబ్ద కాలంలో బాహుబలి సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా గొప్ప చర్చ సాగింది. ఇది భారతీయ సినిమా దశ, దిశను మార్చేసిన మాస్టర్ పీస్‌గా ప్రపంచ సినీచరిత్రలో నిలిచింది. దేశీ సినిమా పాన్ ఇండియన్ మార్కెట్లో సత్తా చాటడానికి అవసరమైన బలమైన పునాదిని వేసింది బాహుబలి. వంద కోట్లు అనే మాటను మరిపించి 500 కోట్లు 600 కోట్లు అంటూ రికార్డుల్ని వేటాడిన సినిమాగా బాహుబలి ఒక చరిత్రగా మారింది. సంస్కృతం దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి– ఆర్కా మీడియాల అసాధారణమైన ముందు చూపు, దార్శనిక ప్రచార శైలి, స్టార్ కాస్టింగ్ పెర్ఫామెన్సెస్, భారీ యాక్షన్ పార్ట్, వీఎఫ్ఎక్స్ సహా ప్రతిదీ బాహుబలిని ప్రపంచ వేదికపై కమర్షియల్ సక్సెస్ గా నిలబెట్టాయి. ఈ సినిమాలో నటించిన ప్రభాస్, రానా, సత్యరాజ్, అనుష్క, రమ్యకృష్ణ, తమన్నా వంటి నటీనటులకు ప్రపంచవ్యాప్త గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా బాహుబలి అనే అంకానికి భీజం పడి ఈ ఏడాది జూన్ నాటికి పదేళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భంగా ఈ మాస్టర్ పీస్ ని తిరిగి థియేటర్లలో రీరిలీజ్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది.పెద్ద స్క్రీన్లలో బాహుబలి ఫ్యాన్స్ మరోసారి సినిమాని వీక్షించి ఆస్వాధించేందుకు ఆస్కారం ఏర్పడింది. బాహుబలి నిర్మాత శోభు యార్లగడ్డ ఈ ప్రకటనను సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. 2025 అక్టోబర్‌లో భారతదేశం సహా అంతర్జాతీయంగా ఈ చిత్రాన్ని తిరిగి విడుదల చేస్తామని శోభు తన ప్రకటనలో వెల్లడించారు. ఇది అభిమానులకు వేడుక అవుతుందని అన్నారు. అప్పుడే 10 సంవత్సరాలు అయిందా? అంటూ అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. నేను నిజానికి నెట్‌ఫ్లిక్స్‌లో బాహుబలి 2ని తిరిగి చూస్తున్నాను. థియేటర్‌లో బాహుబలిని చూసినప్పుడు నాకు కలిగిన ఉరుములాంటి అనుభవాన్ని గుర్తుచేసుకున్నాను.. రీరిలీజ్ కి శుభాకాంక్షలు అంటూ మరో అభిమాని స్పందించాడు. రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి చిత్రాన్ని ఆర్కా మీడియా వర్క్స్ పతాకంపై శోభు యార్లగడ్డ– ప్రసాద్ దేవినేని నిర్మించారు. 10 జూలై 2015న థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేయగా, రానా దగ్గుబాటి ప్రతినాయక పాత్రలో నటించారు. అనుష్క శెట్టి, తమన్నా, సత్యా రమ్యకృష్ణ పాత్రలకు గొప్ప పేరొచ్చింది. సీక్వెల్ కథతో 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలై 1000 కోట్లు పైగా వసూలు చేయడం ఒక సెన్సేషన్.




# మెగాస్టార్‌కి ముంబైలో ఎన్ని ఆస్తులు ఉన్నాయో తెలుసా?

బాలీవుడ్ మెగాస్టార్, షాహెన్‌షా అమితాబ్ బచ్చన్ బిలియనీర్ గా ఎదగడానికి ముందు ఒక బెంచీ మీద నిదురించిన రోజులు ఉన్నాయని ఎవరికైనా తెలుసా? కానీ అలాంటి ఒడిదుడుకుల్ని ఎదుర్కొన్నాడు. అతడి ఆస్తులన్నీ అప్పుల కారణంగా హరించుకుపోయాయి. ఉపాధిని కోల్పోయాడు. కానీ అతడు పడి లేచిన కెరటంలా ఉవ్వెత్తున ఎగిసాడు. ఇప్పుడు అతడి కుటుంబ ఆస్తుల విలువ 1600 కోట్లు. అతడికి అందని లగ్జరీ లైఫ్ లేదు. ఐదు దశాబ్దాల కెరీర్ లో నటుడిగా తన సంపాదనను సొంత అపార్ట్ మెంట్లు, రియల్ వెంచర్లు సహా పలు వ్యాపారాల్లో పెట్టుబడులుగా పెట్టాడు. ఇప్పుడు అతడికి ముంబైలోనే ఐదు సొంత ఇండ్లు ఉన్నాయి. ప్యారిస్ లో ఒక ఇంటిని సొంతం చేసుకున్నాడు. సంస్కృతం అమితాబ్ బచ్చన్ లగ్జరీ లైఫ్ స్టైల్ ఎప్పుడూ అందరి దృష్టిని



ఆకర్షిస్తోంది. ముంబై నడిబొడ్డున 5 రాజభవనాలు అతడి కుటుంబానికి ఉన్నాయి. రూ. 112 కోట్లు జల్సా.. రూ. 3 కోట్ల పారిస్ ఇల్లు సహా ఇంకో మూడు స్వగృహాలు అతడికి ఉన్నాయి. రూ. 112 కోట్ల విలువైన జల్సాలో బచ్చన్ కుటుంబంలోని మూడు తరాలు నివాసం ఉంటున్నారు. అప్పటికే ముంబైలో అతడి మొట్టమొదటి బంగ్లా 'ప్రతీక్ష' కూడా ఉంది. ఆ ఇంట్లో ఇప్పటికీ అతడి తల్లిదండ్రులు హరివంశ్ రాయ్ తేజీ బచ్చన్ గదులు ఉన్నాయి. అభిషేక్ - ఐశ్వర్య వివాహం ఇక్కడే జరిగింది. అలాగే బచ్చన్ కి జనక్ అనే మరో ఇల్లు ఉంది. ఇది బచ్చన్ కుటుంబానికి ఆఫీస్ కూడా. 2004లో అమితాబ్ కుటుంబం కొనుగోలు చేసిన మరో ఆస్తి విలువ దాదాపు రూ. 50 కోట్లు. 'వత్స' అనే మరో ఆస్తి కూడా ఉంది. దీనిని సిటీబ్యాంక్ ఇండియాకు లీజుకు ఇచ్చారు. అలాగే అలహాబాద్‌లోని క్లైవ్ రోడ్‌లోని వారి పూర్వీకుల ఇంటి యాజమాన్యాన్ని బచ్చన్ కుటుంబం నిలుపుకుంది. జల్సా వెనుక 8,000 చదరపు అడుగుల సహ-యాజమాన్యంలోని భవనం ఉంది. ఇది కుమారుడు అభిషేక్‌తో ఉమ్మడి ఆస్తి. జయా బచ్చన్ అతడికి పారిస్‌లో 3 కోట్ల రూపాయల విలువైన విలాసవంతమైన ఇంటిని బహుమతిగా ఇచ్చారు. స్వచ్ఛమైన ప్రేమకు అందమైన బహుమతి ఇది. బచ్చన్ జీ గ్యారేజీలో ఖరీదైన కార్లకు కొదవేమీ లేదు. అతడికి రోల్స్ రాయిస్ ఫాంటమ్ ఉంది. దీనిని ఫిలింమేకర్ విధు వినోద్ చోప్రా బహుమతిగా ఇచ్చారు. 6.75ఒ ు12 ఇంజిన్ - ఫైవ్-స్టార్ హోటల్ లాబీలా అద్భుత ఇంటీరియర్‌లతో బీస్ట్ కార్ ఇది. అలాగే బెంట్లీ కాంటినెంటల్ జిటి అమితాబ్ సొంతం. పోర్స్చే కేమన్ ఎస్, మెర్సిడెస్ ాఒ500, లెక్సస్ ఒఛీ470 వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. ఇవే కాదు.. అమితాబ్ హోదాకు తగ్గట్టే ఒక ప్రయివేట్ జెట్ కూడా ఉంది. అమితాబ్ రెగ్యులర్ గా ఈ జెట్ లో కుటుంబంతో కలిసి ప్రయాణిస్తుంటారు.

# గ్యాప్ ను పూరించాలని చూస్తోన్న సంయుక్త!

సినీ ఇండస్ట్రీలో ఎవరికి ఎప్పుడు ఎలా ఛాన్సులొచ్చి బిజీ అయిపోతారో తెలియదు. అందుకే అంటారు ఇండస్ట్రీలో ప్రతీ శుక్రవారానికి స్టార్లు మారుతూ ఉంటారని. అలా సడెన్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భీమ్లా నాయక్ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి ఆ సినిమాలో రానాకు జోడీగా నటించి అందరి కళ్లలో పడింది సంయుక్త మీనన్. మొదటి సినిమానే పవన్ సినిమా కావడం, దానికి తోడు ఆ సినిమా హిట్ అవడంతో సంయుక్తకు ఆఫర్లు క్యూ కట్టాయి. రెండో సినిమాగా కళ్యాణ్ రామ్ తో బింబిసార చేసింది. ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత మూడో సినిమాగా సార్ సినిమాను ధనుష్ తో కలిసి చేసి మరో సూపర్ డూపర్ హిట్ ను అందుకుంది సంయుక్త. సంస్కృతం దీంతో కెరీర్ స్టార్టింగ్ లోనే బ్యాక్ టు బ్యాక్ విజయాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న లక్కీ హీరోయిన్ గా సంయుక్త మారిపోయింది. సార్ తర్వాత మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష సినిమా చేస్తే ఆ సినిమా అందరినీ ఆకట్టుకుంది. విరూపాక్షలో ఏకంగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్ర చేసి అందరినీ ఆశ్చర్యపరించింది సంయుక్త. విరూపాక్ష తర్వాత సంయుక్త డిమాండ్, క్రేజ్ మరింత పెరిగాయి. దీంతో అమ్మడికి ఆఫర్లు కూడా బాగానే వచ్చాయి. విరూపాక్ష తర్వాత రెండోసారి కళ్యాణ్ రామ్ తో డెవిల్ సినిమా కోసం జతకడితే ఆ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే సంయుక్త నుంచి డెవిల్ తర్వాత మరో సినిమా వచ్చింది లేదు. సంయుక్త చేతిలో పలు ప్రాజెక్టులున్నప్పటికీ గతేడాది మాత్రం తన నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు. గతేడాది వచ్చిన గ్యాప్ ను ఫుల్‌ఫిల్ చేయడానికి ఇప్పుడు సంయుక్త చాలా గట్టిగా ట్రై చేస్తోంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో ఆరు సినిమాలున్నాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**